## పదవతరగతి పరీక్షల్లో ఎలాంటి పొరపాట్లు జరగరాదు

**- పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, లైటింగ్ వసతులు ఉండాలి : జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**




**కర్నూలు విద్య, ఫిబ్రవరి 28, ప్రభాతవార్తః** మార్చి 17 నుంచి 31వ తేది వరకునిర్వహించనున్న పదవతరగతి పరీక్షల్లో ఎలాంటి పొరపాట్లు జరగరాదని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా చీఫ్ సూపరింటెండెంట్‌లను అదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సునయన అడిటోరియంలో పదవతరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించి చీఫ్‌సూపరింటెండెంట్‌లకు నిర్వహించిన ఓరియేంటేషన్ కార్యక్రమంలో పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించి ఒక్క అవాంఛనీయ సంఘటన కూడ జరకుండా పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలని అధికారులను అదేశించారు. చీఫ్ సూపరింటెండెంట్‌లు వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. గత మూడు సంవత్సరాల్లో జరిగిన సంఘటనల దృష్ట్యా సమస్యాత్మకంగా గుర్తించిన పరీక్షల కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని ఈ కేంద్రాల్లో సజావుగా పరీక్షలు జరిగేలా పోలీసులు, తహశీల్దార్ల సహకారం తీసుకోవాలని కలెక్టరు సూచించారు. సమస్యాత్మక పరీక్షా కేంద్రాలను చీఫ్ సూపరింటెండెంట్‌లు వెళ్లి పరిశీలించి ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు. 39 పోలీస్‌స్టేషన్‌లను స్టోరేజ్ పాయింట్‌లుగా గుర్తించడం జరిగిందని పరీక్ష సమయం పూర్తికాగానే అన్సర్‌షీట్‌లు పోస్టాఫీసుకు చేరేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. స్టోరేజ్ పాయింట్‌లను కూడ ముందుగానే చూసుకోవాలని కలెక్టర్ చీఫ్ సూపరింటెండెంట్‌లను అదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలుచేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్‌పాల్, ఎగ్జామినేషన్ నోడల్ అఫీసర్ చంద్రభూషన్, డిప్యూటి డిఈఓలు, చీఫ్ సూపరింటెండ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు
## శాస్త్రోక్తంగా పూర్ణాహుతి







**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి28, ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో వైభవంగా సాగిన మహశివ రాత్రి బ్రహ్మోత్సవాలలో పదవరోజైన శుక్రవారంనాడు ఉదయం శ్రీస్వామిఅమ్మవార్లకు విశేష పూజలు జరిగాయి. తరువాత శ్రీస్వామి వారి యాగశాల యందు శ్రీచండీశ్వర స్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. రుద్రహోమం, చండీహోమం జరిపించ బడ్డాయి. తరువాత యాగ పూర్ణహుతి, వసంతోత్సవం, అవబృధం, త్రిశూల స్నానం, కార్యక్రమాలు జరిపించబడ్డాయి. పూర్ణహుతి కార్యక్రమంలో శాస్త్రోక్తంగా నారికేళాలు,పలు సుగంద ద్రవ్యాలు, ముత్యం, పగడం,నూతన వస్త్రాలు మొదలైన ద్రవ్యాలను హోమగుండం లోకి ఆహుతిగా సమర్పించి యాగ కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగింది.అనంతరం జరిగిన వసంతోత్సవంలో ఆలయ అర్చకులు, వేద పండింతులు వసంతాన్ని (పసుపు సున్నం కలిపిన మంత్రపూరితజలం) సమంత్రకంగా భక్తులపై ప్రోక్షించారు. తరువాత జరిగిన అవబృధస్నానంలో చండీశ్వర స్వామికి సరస్వీ పుష్కరిణీ వద్ద ఆగమశాస్త్రోక్తంగా స్నపన కార్యక్రమం నిర్వహించబడింది. త్రిశూలస్నాన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ డి.ఎం. శ్రీనివాస రావు, అర్చకస్వాములు తదితరులు పాల్గొన్నారు.

**ధ్వజావరోహణ:** ఈబ్రహ్మోత్సవాలలో బాగంగా శుక్రవారంనాడు సాయంకాలం ధ్వజావరోహణ కార్యక్రమం జరిపించబడింది.ఈ ధ్వజావరోహణ కార్యక్రమంలో ఉత్సవాల మొదటిరోజున బ్రహ్మోత్సవ ప్రారంభ సూచ కంగా ఆలయ ప్రధాన ధ్వజస్తంభంపై ఆవిస్కరింపజేసిన ధ్వజపటం అవరోహణ చేయడం జరిగింది.

**సదస్యం–నాగవల్లి:** మహశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగానే ఈ రోజు నిత్యకల్యాణమండపంలో సదస్యం మరియు నాగవల్లి కార్యక్రమాలు జరిపించబడ్డాయి.సదస్యం కార్యక్రమంలో వేదపండితులచే వేసస్వస్తి నిర్వహించడం జరిగింది. వేదస్వస్తిలో వేదపండింతులు చతుర్వేద పారాయణలతో,స్తోత్రాలతో శ్రీస్వామిఅమ్మవార్లను స్తుతించారు. ఆ తరువాత జరిగే నాగవల్లికార్యక్రమంలో మహశివరాత్రి రోజున కల్యాణోత్సవం జరిపించబడింది. శ్రీభ్రమరాంబాదేవి వారికి ఆగమశాస్త్రం సంప్రదాయం మేరకు మెట్టెలు,నల్లపూసలు సమర్పించబడుతాయి.

## క్షణం..వీక్షణం..పరీక్షలకు ప్రదక్షిణం..!

- ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు..
- సీసీ కెమెరాలతో పటిష్ట నిఘా...
- ఐదు నిమిషాల వరకు సడలింపు..
- ఇంటర్ పరీక్షలకు కేంద్రాల్లో సర్వం సిద్దం..
- నేటి నుంచి ఇంటర్మీడియెట్ పరీక్షలు..



"ఇంటర్మీడియెట్ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. శనివారం నుంచి ప్రారంభం కానున్న ఈ పరీక్షలు ఈ నెల 18 వరకు జరగనున్నాయి.. ఇందుకు సంబందించి ఏర్పాట్లు పూర్తయ్యాయి..ఓ వైపు సీసీ కెమెరాల ద్వారా అమరావతి నుంచే అధికారులు నేరుగా పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించేలా నిఘా పటిష్టం చేయనున్నారు. మరోవైపు సాంకేతికత వినియోగంతో మాస్ కాపీయింగ్ నిరోధానికి చర్యలు చేపడుతున్నారు. ఇంకోవైపు సెల్ఫ్ సెంటర్లలో చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లను సైతం బయట కళాశాలల నుంచి నియమించారు"

**కోసిగి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త** ఇంటర్ పరీక్షలు మార్చి 1వ తేది శనివారం నుంచి ప్రారంభమై ఈ నెల 16 వరకు కొనసాగనున్నాయి.. జిల్లాలోని 69 కేంద్రాలలో పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఇంటర్మీడియెట్ బోర్డు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేసారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు.. అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, అంటే ఉదయం 8.30 గంటలకల్లా పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు.. పరీక్ష ప్రారంభ సమయానికి నిమిషం ఆలస్యం మినహాయించి, ఐదు నిమిషాల వరకు సడలించారు..దీంతో దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకుఇది కాస్తా ఉపశమనంగా భావించవచ్చు..కాగా జిల్లాలోని ఆయా పరీక్షా కేంద్రాలకు సంబందించి ఇప్పటికే పరీక్ష సామాగ్రి, నామినల్ రోల్స్, సమాధాన పత్రాలు చేరుకున్నాయి.. జిల్లాలోని 40 పోలీసు స్టేషన్‌లలోని స్ట్రాంగ్ రూమ్‌ల్లో ప్రశ్న పత్రాలను భద్రపరిచారు. ముఖ్యంగా మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించేందుకు ఇంటర్ బోర్డు చర్యలు చేపట్టింది.. ఇందులో భాగంగా సెల్ఫ్ సెంటర్లలోచీఫ్ సూపరింటెండెంట్ల్, ఇన్విజిలేటర్లను సైతం బయట కళాశాలల నుంచి పంపాలని ఆదేశించింది. దీంతో కళాశాలలో ప్రిన్సిపల్, అధ్యాపకులు, సిబ్బంది విధులు నిర్వహించేందుకు అవకాశం ఉండదు.. వాస్తవంగా సెల్ఫ్ సెంటర్లో ఆ కళాశాలలో చదివే పిల్లలు..


• వివరాలు 2లో


## పరీక్ష ఫీజు గల్లంతు..
## విద్యార్థినికి రాని.. హాల్ టికెట్..!

: ఇంటర్ హాల్ టికెట్ అందకపోవడంపై విద్యార్థినీ ఆందోళన..
: రచ్చమర్రి ఏపి మోడల్ స్కూల్‌లో విద్యార్థిని చెల్లించిన ఫీజు పక్కదారి..
: ఇంటర్ పరీక్షలు రాసేందుకు అవకాశం కల్పించని యాజమాన్యం..



**రచ్చమర్రి(కోసిగి), ఫిబ్రవరి 28, ప్రభాతవార్త** ఇంటర్ విద్యార్థులు పరీక్షలను రాసేందుకు కట్టిన ఫీజులు గల్లంతు కావడంతో పరీక్షలను రాసేందుకు అవసరమైన హాల్ టికెట్ అందకపోవడంతో విద్యార్థిని ఆందోళన చెందిన సంఘటన మంత్రాలయం మండలంలోని రచ్చమర్రి ఏపి మోడల్ స్కూల్‌లో జరిగింది.. దీంతో శనివారం నుండి జరిగేఇంటర్మీడియెట్ పరీక్షలకు సంబందించి ఆ విద్యార్థిని పరీక్షలను రాసేందుకు అవకాశం కోల్పోవాల్సి వచ్చింది.. మాలపల్లి గ్రామానికి చెందిన రూబేన్ అనేవ్యక్తి కుమార్తె మాలపల్లి అస్మీత ఇదే పాఠశాలలో ఇంటర్మీడియెట్ చదివి గతంలో ఫెయిల్ కావడం జరిగింది.. అయితే ఈ సారి జరిగే పరీక్షలలో తానుకష్టపడి చదివి పాస్ కావాలనే ఉద్దేశ్యంతో ఇదే పాఠశాలలో తాను రాసే పరీక్షలకు సంబందించి పరీక్షా ఫీజును కట్టింది..కాగా ఆ సమయంలో ఫీజునుతీసుకునే గుమాస్తా లేకపోవడంతో అదే పాఠశాలలో ఉన్న ఓ మహిళా లెక్చరర్‌కు తాను రాసే పరీక్షలకు ఫీజును చెల్లించింది.. ఇక తాను బాగా చదివాలనిపరీక్షలను బాగా రాసి ఈ సారి తప్పకుండా పాస్ కావాలనే పట్టుదలతో ...


• వివరాలు 2లో


## శ్రీరంగనాధస్వామి ఆలయ ద్వితీయవార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిద్దాం



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 28, ప్రభాతవార్తః** మార్చి 2వ తేది నుండి 8వ తేది వరకు జరగనున్న గోదా రంగనాయకి సమేత శ్రీరంగనాధ స్వామివారి ఆలయ ద్వితీయ వార్షికబ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిద్దామని ఆలయ కమిటీ అధ్యక్షులు మారం నాగరాజు గుప్తా అన్నారు. ఈసందర్భంగా వార్షి బ్రహోత్సవాల ప్రచార పోస్టర్‌లను రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్ చేతులమీదుగా అవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నాగరాజు, సభ్యులు శేషఫణి, భూమా కృష్ణమోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు. సందర్బంగా గోదారంగనాయకి సమేత శ్రీరంగనాధ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు మారం నాగరాజు గుప్తా మాట్లాడుతూ మార్చి 2 నుండి 8వ వరుకు ఆలయ రెండవ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈవేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని వివరించారు.

## భక్త జనసందోహం మధ్య యాగంటిలో కనులపండువగా రథోత్సవం

**– రథోత్సవంలో పాల్గొని తేరు లాగిన మంత్రి బీసీ సతీమణి బీసీ ఇందిరమ్మ**



**బనగానపల్లె, ఫిబ్రవరి28, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో మహ శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు శుక్రవారం సాయంత్రం రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ రథోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని తేరు లాగారు. ఆలయ ఈవో బి.చంద్రుడు, ఆలయ ప్రత్యేకాధికారి పాండురంగారెడ్డి, యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన రథోత్సవ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రథానికి రథంగ పూజా, రథంగ హోమం తదితర కార్యక్రమాలు శాస్రోక్తంగా నిర్వహించారు. ముందుగా దేవాలయ ప్రాంగణంలో విశేష అర్చనలు, హారతులు అందుకున్న స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో గాలిగోపురం మీదుగా దిగువన పెద్ద కోనేరు వద్ద ఉన్న తేరు వద్దకు మేళతాళాలు, భజంత్రీల నడుమ తీసుకుని వచ్చి రథం పై ఉత్సవమూర్తులను అధిష్ఠింపజేసి సాత్వికబలిగా కొబ్బరికాయలను, గుమ్మడికాయలను సమర్పించారు. అనంతరం పెద్దకోనేరు వద్ద నుంచి తేరు మండపం వరకు రథోత్సవం సాగింది. రథం పై శ్రీ ఉమామహేశ్వరస్వామి దంపతుల ఆశీసున్నులై సాగుతుండగా ఓం నమ: శివాయ నామస్మరణతో అశేష భక్తుల శివనామస్మరణ చేస్తూ స్వామి అమ్మవార్ల రథోత్సవ వైభవాన్ని కనులారా వీక్షించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. రథోత్సవం ముందు నిర్వహించి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నంద్యాల వారిచే కోలన్న, శ్రీరామ వారి కోలాటం కార్యక్రమాలు అలరించాయి. పెద్ద సంఖ్యలో భక్తులు రథోత్సవం కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్, పారిశ్రామికవేత్త దొనపాటి యాగంటిరెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, ఉమామహేశ్వరస్వామి ట్రెజరర్ రామారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, కిషోర్ శర్మ, సత్యనారాయణ శర్మ, రాఘవేంద్ర శర్మ, ప్రవీణ్ కుమార్ శర్మ, దేవుడు, లోకనాథ్ శర్మ, బనగానపల్లె సీఐలు ప్రవీణ్ కుమార్, మంజునాథరెడ్డిలు, ఎస్ఐలు దుగ్గిరెడ్డి, వెంకటసుబ్బయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు మున్సిపాలిటి ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశం

: మృతుల కుటుంబాలకు ఎంఎల్‌ఏ సంతాపం
: అన్ని విదాలుగా ఆదుకుంటామని హామీ
: నీళ్లతోట్ల వీదిలో కలుషితమైన నీటిపైన అప్రమతమైన అధికారులు



**ఆత్మకూరు, ఫిబ్రవరి28, ప్రభాతవార్త:** మున్సిపాలిటిలోని 5వ వార్డు పరిధిలోని నీళితోట్ల కాలనీలో గత రాత్రి ఇద్దరు మృతి చెంది మరో నలుగురు తీవ్రమైన ఆవస్థతో కర్నూలు వైద్యశాలలో చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకున్న శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ జరిగిన సంఘటనపై జిల్లా అధికారులకు ఆత్మకూరు మున్సిపల్ అధికారులకు శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఆత్మకూరు మున్సిపాలిటి పరిధిలోని నీళితోట్ల వీదిలో వాంతులు, విరేచనాలతో మృతి చెందిన ఇద్దరు కుటుంబాలపై ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి దిగ్భాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు అన్ని విదాలుగా ఆదుకుంటామని హమీ ఇచ్చారు. అలాగే మృతుకి గల కారణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబును ఆదేశించారు. గురువారం అర్ధరాత్రి నుంచి కాలనీలో పారిశుధ్య పనులు పైపులికేజిలు మెడికల్ క్యాంపులు వంటి చర్యలను చేపట్టాలని అధికారులను ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు జట్టి వేణుగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, వార్డు కౌన్సిలరు గౌస్‌లాజం, రాత్రి నుంచి వార్డులో పర్యటించి అక్కడ జరుగుతున్న పరిస్థితులను పర్యవేక్షణ చేశారు. ప్రభుత్వ వైద్యుల చేత ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి బాదితుల కుటుంబాలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. ఎంఎల్‌ఏ విజ్ఞప్తి మేరకు జిల్లా కలెక్టర్ రాజాకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్‌లు కలసి ఆత్మకూరు ఆర్‌డిఓ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వాంతులు, విరేచనాలతో మృతి చెందిన రహంతుల్లా, బషిరూన్‌బి మృతులపై విచారణ చేపట్టాలని ఆదేశించారు. కలుషిత నీరు త్రాగారని మృతి చెందిన విషయాలు తెలియాల్సి ఉందని సూచించారు. వెలుగోడు నుంచి వస్తున్న త్రాగునీటి సరఫరా పైప్పులైన్‌లు తనీఖీ చేసి నీటి శాంపిల్స్ ల్యాబ్‌కు పంపి పరీక్షలు నిర్వహించగా ఎలాంటి కలుషితం అవ్వలేదన్నారు. అదే విదంగా పరిస్థితి సర్దుమనుగే వరకు వార్డులో ఉండి ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పించి తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్‌ను ఎంఎల్‌ఏ బుడ్డా రాజశఖరరెడ్డి ఆదేశించారు.

## నీళితోట్ల వీదిలో త్రాగునీటి సరఫరాలో కలుషితం కాలేదు

: జిల్లా కలెక్టర్ రాజాకుమారి ఘనియా
: పట్టణ ప్రజలు ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదు
: ఆర్‌డిఓ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం
: మృతి చెందిన కుటుంబాలకు సహకరిస్తాం
: వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి త్రాగునీరు
: 35బోర్‌వెల్స్ ద్వారా నీరు సరఫరా
: 19 ఆర్వోప్లాంట్‌ల ద్వారా నీటి సరఫరా నమునాల సేకరణ





**ఆత్మకూరు, ఫిబ్రవరి28, ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపాలిటిలో 5వ వార్డు నీళితోట్ల వీదిలో కుళాయిల ద్వారా త్రాగునీటి సరఫరా కలుషితం కాలేదని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజాకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్‌లు శుక్రవారం ఆర్‌డిఓ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశంలో కుళాయిల ద్వారా త్రాగునీటి సరఫరా కలుషితంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆత్మకూరు పురపాలక సంఘంలోని నీళితోట్ల వీదిలో సరఫరా అయ్యే త్రాగునీటి నీరు కలుషితం కాలేదని అన్నారు. ఆత్మకూరు పురపాలక సంఘానికి వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ 35 బోరు వెల్స్ ద్వారా నీరు సరఫరా అవుతుందని అన్నారు. పట్టణ ప్రజలు భయందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. ప్రజలకు ఎక్కడి నుంచి నీరు సరఫరా అవుతుందో ఆయా ప్రాంతాలలోని ప్రతి చోట పైప్పులైన్‌ల ద్వారా సరపరా అయ్యే నీటి నమునాలను ల్యాబ్‌లకు పంపించి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ల్యాబ్ పరీక్షలో నీరు కలుషితం అయిన్నట్లు నిరూపన కాలేదని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలకు అందుబాటులో వైద్య సిబ్బంది 24గంటల పాటు ఉండేలా చర్యలు తీసుకోవాలని డిఎండహెచ్ఓ వెంకటరణమ, డిసిహెచ్ఎస్ జప్రుల్లాను కలెక్టర్ ఆదేశించారు. పట్టణంలో 19 ఆర్వోప్లాంట్‌ల ద్వారా సరఫరా అయ్యే నీటి నమునాలను పరీక్షల నిమిత్తం కర్నూలు రిజినల్ ల్యాబ్‌కు పంపించడం జరిగిందని అధికారుల సమీక్ష సమావేశంలో తెలిపారు. పురపాలక సంఘం లోని అన్ని ప్రాంతాలలో పారిశుద్ద్య చర్యలు ముమ్మరం చేసి పరిశుభ్రత చేయాలని కమీషనర్ రమేష్‌బాబును కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆత్మకూరు ఆర్‌డిఓ నాగజ్యోతి, తహశీల్దార్ రత్నరాధిక, ఎంపిడిఓ సుబ్రమణం, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, వివిద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఆదేశించారు.

## శానిటేషన్‌ను పూర్తిగా విస్మరించిన కూటమి ప్రభుత్వం : కాటసాని రాంభూపాల్‌రెడ్డి



**కల్లూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్తః** ఆత్మకూరు పట్టణంలో జరిగిన కల్తీనీరు తాగి ఇద్దరు వ్యక్తులు మృతిచెందడం చాల బాధకరమని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఆయన తన స్వగృహంలో మాట్లాడుతూ కర్నూలు ఆసుపత్రిలో ఇంకా నలుగురు చికిత్స పొందుతున్నారు. ఒకరిపరిస్థితి విషమంగా ఉందన్నారు. ఆత్మకూరు పట్టణం నీళ్లతోట వీధిలో జరిగిన సంఘటనలో కాలనీ వాసులందరు మూడునెలల నుండి మున్సిపల్ అధికారులకు వాటర్ కలుషితం అవుతుందని చెప్పిన కూడ పట్టించుకోకపోవడం చాల దురదృష్టకరం అన్నారు. ఇద్దరు చనిపోవడానికి మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరి అన్నారు. రహ్మతుల్లా (43), షేక్ (50) ఇద్దరు మృతిచెందానికి మున్సిల్ అధికారుల నిర్లక్ష్యమే కారణమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత మున్సిపల్ కార్పొరేషన్‌లో శానిటేషన్ విషయం పూర్తిగా విస్మరించారు. ఈవిషయాని పట్టించుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా మృతిచెందిన కుటుంబాలక కూటమి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలన్నారు.

## వారెవ్వా ఏమి మనుషులయ్యా..
## బ్రతికున్న మనిషిని.. చంపారే..!

: పింఛను రాక పోవడంతో దరఖాస్తు
: చనిపోయినట్లు రికార్డులో నమోదు
: నివ్వెర పోయిన లింగమయ్య
: న్యాయం కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణలు
: కలెక్టర్ గారు మీరైనా న్యాయం చేయండి



**నంద్యాల, పిబ్రవరి 18, ప్రభాతవార్తప్రతినిధి** నంద్యాల జిల్లా అంటే సంచనాలతో పాటు విచిత్రాలకు కూడా పెట్టింది పేరు ఇక్కడి అదికారులు ఏమి చేసినా చెల్లుతుందనే రీతిలో వ్యవహరిస్తు ప్రజా ప్రతినిదులు చోద్యం చూస్తున్నారు తప్పా ఏమిటని ప్రశ్నించిన దాఖనాలు లేవు దీనితో అదికారులు చెప్పినదానికి జిల్లా స్థాయి అదికారులు తల ఊపుతుండంతో ప్రజల మాన ప్రాణాలను సైతం లెక్క చేయ్యడము లేదు. అలాంటి సంఘటన జిల్లా కేంద్రానికి కేవలం మూడు కిలో మీటర్ల దూరములో ఉన్న అయ్యలూరు గ్రామంలో బ్రతికి ఉన్న మనిషిని చని పోయినట్లు రికార్డులో నమోదు చేశారు. వివరాలోకి వెళ్లితే.. నంద్యాల మండలంలోని అయ్యలూరు గ్రామంలో లింగమయ్య అనే వ్యక్తి కూలి పని చేసుకుంటు జీవనము సాగించేవాడు. ఇటీవల కొద్దిరోజులు క్రితము అనారోగ్యముతో కర్నూలు అసుపత్రికి చికిత్స నిమిత్తము వెళ్లడము జరిగింది. అక్కడ కిమ్స్‌లో అగస్టు 26 2022 కిడ్ని మార్పిడి అపరేషన్ చేయించుకున్నారు. అయన బార్య సుబాషిని కిడ్ని దానం చేసింది. కర్నూల్లో కిడ్ని మార్పు జరగడంతో అక్కడే కొద్ది రోజుల పాటు ఉండాల్సి వచ్చింది. అయితే ఇదే సమయంలో ప్రభుత్వం అందించే పించను 2022 సెప్టెంబరు అక్టోబర్ నెలల్లో అయ్యలూరు సచివాలయం సిబ్బంది కర్నూలుకు వెళ్లి అసుపత్రిలో చికిత్స పొందుతున్న లింగమయ్యకు ఇచ్చివెళ్లారు అనంతరం ప్రతి నెల అందించే పించను రాక పోవడంతో మండల పరిషత్ కార్యాలయంకు వెళ్లి సమస్యను వివరించారు. పించను కార్డు నెంబరు 1131126203ని పరిశీలించి నీవు 2021సెప్టెంబరు లోనే చనిపోయినట్లు రికార్డులో నమోదు అయిందని తెలుపడం జరిగింది. చావు కబురు చల్లగా పలికినట్లుగా 2022 అగస్టులో అసుపత్రికి వెల్లగా సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో కర్నూలుకు వచ్చి పించను ఇచ్చారు. అలాంటప్పుడు నేను 2021 సెప్టెంబరులో ఎలా చనిపోతానని బాదితుడు లింగమయ్య కుప్పకూలి పోయాడు. అనంతరం జిల్లా వైద్యాదికార్యాలయంను సంప్రదించగా అక్కడ కూడా మృతి చెండాడని రికార్డుల్లో ఉంది,దీనితో తాను బ్రతికి ఉన్నాను పించను ఇప్పించాలని అదికారుల చుట్టు తిరుగుతున్నారు. తన రేషన్ కార్డు రద్దు అయిందని చివరకు అరోగ్యశ్రీ కార్డు రద్దు అవుతుందని అవేదన వ్యక్తం చేశారు. తెలుగు దేశం ప్రభుత్వం వచ్చినప్పటి నుండి అదికారులు చుట్టు గ్రీవెన్సులో పెట్టి కూడా స్పందించడం లేదని అవేదన వ్యక్తం చేశారు. దీనిపై జిల్లా కలెక్టరు అయిన స్పందించి న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

## క్షణం..వీక్షణం..పరీక్షలకు ప్రదక్షిణం..!

(మొదటి పేజీ తరువాయి ) :
అక్కడే పరీక్షలు రాస్తారు..ఛీఫ్, ఇతర అధికారులంతా ఆ కళాశాలకు చెందిన వారే ఉండేవారు..దీంతో ఇన్విజిలేటర్లు మాస్ కాపీయింగ్‌కు అవకాశం ఇచ్చేవారన్న ఆరోపణలు ఉన్నాయి..దీంతో ఏకంగా ఈ కేంద్రాలపైనే ఇంటర్ బోర్డు నిఘా పెట్టింది..ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఇన్విజిలేటర్లు సైతం బయట నుంచి పంపాలని ఆదేశాలు రావడంతో అధ్యాపకులు ఆందోళన చెందుతున్నారు..

**హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకుంటే చాలు:**
కళాశాలలో ఫీజులు చెల్లించలేదంటూ హాల్ టికెట్లు ఇవ్వడం లేదని విద్యార్థులు బాధ పడాల్సిన అవసరం లేదు.. హాల్ టికెట్లను ఆన్‌లైన్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకుంటే సరిపోతుందని ఆర్ఐవో తెలుపుతున్నారు..ఈ హాల్ టిక్కెట్ పైన కళాశాల ప్రిన్సిపల్ సంతకం లేకున్నప్పటికి పరీక్ష కేంద్రంలోనికి అనుమతిస్తారు.. గతంలో కొన్ని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాల విద్యార్థుల నుంచి ఫీజులు కట్టలేదని, హాల్ టికెట్లు ఇవ్వం అనే వేధింపులు ఉండేవి..ఈ కొత్త విధానంతో ఈ కష్టాలు తప్పాయి హాజరు శాతం తక్కువ ఉండే విద్యార్థుల హాల్ టికెట్లు కూడా ఆన్‌లైన్‌లో ఉంచారు. ముఖ్యంగా ఇంటర్మీడియెట్ పరీక్షలకు సంబందించి హాల్ టికెట్లను నేరుగా విద్యార్థి సెల్‌ఫోన్‌లలోకే పంపుతునా న్నరు.. దీంతో వీరు వీటిని డౌన్‌లోడ్‌చేసుకుని పరీక్ష కేంద్రంలోకి ప్రవేశించవచ్చు..ఇన్విజిలేటర్‌కు ఈ డౌన్‌లోడ్ హాల్ టికెట్‌ను సమర్పించాల్సి ఉంటుంది..ఈ పద్దతి ద్వారా విద్యార్థిహాల్ టికెట్ అందదనే ఆందోళన తప్పుతుంది.. పరీక్షలను కూడా ప్రశాంతంగా రాసేందుకు వీలుంటుంది..

సీసీ కెమెరాల నిఘా: గతంలో సమస్యాత్మక కేంద్రాలలో మాత్రమే సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేవారు..ఇప్పుడు ప్రతి కేంద్రంలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇక పరీక్షలు రాసే ప్రతి గదిలోనూ సీసీ కెమెరా ఉంటుంది..అయితే ఈ సారి పరీక్ష జరుగుతున్న ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసారు..సీసీ కెమెరాల లైవ్ పుటేజ్‌లను జిల్లా అధికారులతో పాటు ఇంటర్ బోర్డు ఉన్నతాధికారులు, ప్రభుత్వం చూసే విధంగా ఏర్పాటు చేసారు. విద్యార్థులు చూచి రాతలకు పాల్పడినా, పేపర్లు మార్చుకున్నా, స్లిప్‌లు తీసుకువచ్చినా సీసీ కెమెరాలు వెంటనే పట్టించే అవకాశం ఉంది..అదే జరిగితే విద్యార్థులపై మాల్ ప్రాక్టిస్ కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు..

## పరీక్ష ఫీజు గల్లంతు..విద్యార్థినికి రానీ హాల్ టికెట్..

(మొదటి పేజీ తరువాయి ) : శుక్రవారం రచ్చుమర్రి ఏపిమోడల్ స్కూల్‌కు వచ్చింది.. తనకు అవసరమైన హాల్‌టికెట్‌ను పాఠశాల సిబ్బందిని అడిగింది.. అయితే హాల్ టికెట్ కనిపించలేదు.. ఏమి జరిగిందని సిబ్బంది విచారణ చేయగా ఈ విద్యార్థినీ అసలు పరీక్షఫీజు చెల్లించలేనట్లు రికార్డులలో కనిపించింది..దీంతో ఆందోళన చెందిన ఆ విద్యార్థిని తాను మేడంకు పరీక్షా ఫీజును చెల్లించానని, ఈ విషయం మేడమ్‌నుఅడగాలని చెప్పడం జరిగింది.. దీంతో పాఠశాల ప్రిన్సిపల్ ఈ విద్యార్థిని పరీక్ష ఫీజు గురించి విచారించగా విద్యార్థిని ఫీజు చెల్లించినట్లు తెలుసుకున్నారు..అయితే ఫీజు తీసుకున్న మేడమ్ ఈ ఫీజును పాఠశాల గుమస్తాకు చెల్లించకుండా నిమ్మకుండి పోయింది..దీంతో హాల్ టికెట్ రాలేదని తెలిసినట్లు చెప్పారు.మరీ దీనికి ఎవరు బాధ్యత వహిస్తారనేది మింగుడుపడని ప్రశ్నగా మిగిలింది..మరీ తప్పిదం ఎవరిది..విద్యార్థిని పరీక్ష రాసేందుకు అవకాశం కల్పించకుండాయాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై విద్యార్థిని తల్లిదండ్రులు గ్రామస్తులు మండిపడుతు న్నారు.. ఇలా పరీక్ష ఫీజులు గల్లంతు అవుతుంటే వీరిజీవితాలు ఎలా ఉంటాయో తెలుసుకోవల్సిన అవశ్యకత ఎంతైన ఉందని పలువురు గుసగుసలాడుతున్నారు..అయితే పాఠశాల ముందే విద్యార్థినీ బాధపడుతూ కనీ న్నరు మున్నీరు అయింది..ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపల్ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన తడబడుతూ సమాధానం చెప్పారు..అస్మిత విద్యార్థిని గతంలో తమ పాఠశాలలోనే చదివిందని, అయితే గతంలో ఫెయిల్ కావడంతో సబ్జెక్టులు మిగిలాయనా న్నరు.. ఈ సబ్జెక్టులను తిరిగిరాసేందుకు మోడల్ స్కూల్‌లో ఫీజు చెల్లించిన మాట వాస్తవమేనని, అయితే ఫీజు తీసుకున్న మేడమ్ మరిచి పోవడంతో ఇలా తప్పిదం జరిగిందని తాముచేసిన తప్పును ఒప్పుకునా న్నరు.. అయితే ఇప్పుడు ఏమి చేయలేని పరిస్థితి ఉందని, కానీ ఫెయిల్ అయిన సబ్జెక్టులను రాసే సమయానికి ఈ విద్యార్థి పరిస్థితిని ఇంటర్మీడియెట్ బోర్డు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరీక్షలను రాసేందుకు అవకాశం కల్పించేలా కృషి చేస్తామన్నారు..లేకపోతే మే నెలలో జరిగేసప్లిమెంటరీ పరీక్షలకు తప్పని సరిగా పరీక్షలను రాసేందుకు అనుమతిని కల్పిస్తామన్నారు.. ఏదీ ఏమైనా విద్యార్థుల జీవితాలతో ఇలా ఆడుకుంటున్న అధ్యాపకులపై విచారణ చేపట్టి విద్యార్థినికి తగు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైన ఉంది..రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మంత్రాలయం పర్యటనలో ఈ విషయాన్ని తెలిసేలా చర్యలు తీసుకుంటేనే తప్ప ముందుముందు ఇలా జరగవు.. అయితే దీనినివిద్యాశాఖ మంత్రి దృష్టికి ఎవరు తీసుకెళ్తారు అనేది ప్రశ్న..ఇక్కడ విద్యార్థి సంఘాలు ఉన్నప్పటికి ఈలాంటి విషయాలపై ఎలాంటి చొరవ చూపడం లేదు..కనీసం విద్యార్థుల సమస్యలపై కూడా ఎలుగెత్తి ప్రభుత్వాన్ని అడగలేని పరిస్థితి నెలకుంది.

## 25వ వార్షికోత్సవం విజయవంతం చేయండి

**కొత్తపల్లె, ఫిబ్రవరి 28, ప్రభాతవార్తః**
మండల పరిధిలోని గోకవరం గ్రామంలో గిరిపుత్రుల విద్యాభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన భక్తకన్నప్ప గురుకులం 25వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అవాస కమిటీ అధ్యక్షులు కోట్ల ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి రఘురాములు శుక్రవారం తెలిపారు. గోకవరం గ్రామానికి జి పుల్లారెడ్డి ఆ ప్రాంతంలోని చెంచు గిరిజనులను విద్యావంతులను చేసేందుకు గ్రామంలో భక్తకన్నప్ప గురుకులంను నిర్మించారన్నారు. ఈ అవాసాన్ని దాతల సహకారంతో దినదినాభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా మార్చి నెల 2న 25వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సామాజిక దృక్పదం కలిగిన వారు ఈకార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించి విద్యార్థులను ఆశీర్వదించాలని కోరారు.

## కౌన్సిలర్ చిన్నాకు ఘన సన్మానం...

**– ఆదోని దక్షిణ మండల ఉపాధ్యక్షులుగా ఎన్నిక పట్ల హర్షం**

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి28, ప్రభాతవార్త;** ఆదోని మున్సిపాలిటీలో 18వ వార్డు ఎంఎం కాలనీ కౌన్సిలర్ చిన్నాను ఆదోని దక్షిణ మండల ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా బీజేపీ పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిన్నా మాట్లాడుతూ తనపై నమ్మకంతో భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించిన ఎమ్మెల్యే పార్థసారథికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వార్డుతో పాటు మా దక్షిణ మండలంలో బీజేపీ బలోపేతానికి కృషి చేసి, ఎమ్మెల్యే పార్థసారథి ఆలోచనలకు అనుగుణంగా పని చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో 35వ వార్డు అమరావతి నగర్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ, చిన్నపెండేకల్ సర్పంచ్ చిలక జయరాం, ధణాపురం సర్పంచ్ చంద్రశేఖర్, కల్లుపోతుల సురేష్, రంగన్నయాదవ్, గోనబావి మాజీ ఎంపీటీసీ గోవిందు, రంగస్వామి, వెల్లాల మధుసూదనశర్మ, రాజా పాల్గొన్నారు.

## అటవీసంరక్షణ, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**–బీట్ ఆఫీసర్ రామక్రిష్ణ**

**చాగలమర్రి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** అటవీసంరక్షణ, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతను డి.వనిపెంట అటవీ అధికారి రామక్రిష్ణ సూచించారు. శు క్రవారం మండలంలోని పలు గ్రామాల్లో జానపద కళాబృందం వారితో అటవీసంరక్షణ, ,పర్యావరణ పరిరక్షణ,వన్యప్రాణుల రక్షణపై పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రామక్రిష్ణ మాట్లాడుతూ ఫారెస్ట్ డిప్యూటీ డైరెక్టర్, ప్రాజెక్టు టైగర్ నంద్యాల విభాగం, రుద్రవరం అటవీక్షేత్రాధికారి ఆదేశాలమేరకు అడవుల సంరక్షణపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు సమన్వయంతో అడవులను అభివృద్ధి చేయాలన్నారు. గ్రామాల్లోనికి వన్యప్రాణులు వస్తే వెంటనేఅటవీ అధికారులకు సమాచారమివ్వాలన్నారు. ప్రతాప్ నంద్యా వారితో మేజిక్‌షో, జానపదగేయాలు ఆలపించారు. అడవులలోనికి ప్లాస్టిక్ సంచులు తీసుకువెళ్లడం నిషేధమన్నారు. అటవికి నిప్పుపెట్టడం, చెట్లనునరకడం చేయవద్దని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు నాగేష్, సుభాష్, అటవీసిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి28, ప్రభాతవార్త;** ఆదోని మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అనంత మంగళ ఆంజనేయస్వామి కళ్యాణ మండపంలో కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాన్ని మున్సిపల్ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఓ.బి.నాగరాజు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐటీయూ ఆదోని పట్టణ ప్రధాన కార్యదర్శి పి.ఎస్.గోపాల్, తిప్పన్న, ఐఎన్‌టీయూసీ నాయకులు దేవిశెట్టి ప్రకాష్ పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ కార్మికులు గత సమ్మె కాలంలో ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందాల ప్రకారం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, సెలవులు విధుల అప్పగింత, ప్రయివేట్ ఏజెన్సీలకు ఇచ్చే ఆలోచనలు మానుకోవాల న్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని, కాంట్రాక్ట్ కార్మికుల రిటైర్‌మెంట్ వయస్సును 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. ఈనెల 17వ తేదీ నుంచి దశలవారీగా ఆందోళనలు చేస్తున్నామన్నారు. మార్చి 3వ తేదీన సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు పెద్ద ఎత్తున కార్మికులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు అజయ్‌బాబు, వై.టి.భీమేష్, కల్లుబావిరాజు, హుసేని, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జాన్‌బాబు, జయరాజు, లక్ష్మన్న, నరసింములు, అర్జున్ పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

**ఆదోనిటౌన్, ఫిబ్రవరి28, ప్రభాతవార్త;**



ఆదోని పట్టణంలోని ఆర్ఆర్ లేబర్ కాలనీలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సి.వి.రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భంగా జాతీయ వైజ్ఞానిక దినోత్సవం కన్నుల పండగా జరిగింది. వైజ్ఞానిక ప్రదర్శనకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన రామయ్య, శ్యామలలు విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్రవేత్త కావాలని, ప్రయోగాత్మకమైన మనస్సు ఉండాలని సూచించారు. కష్టపడి చదివి గొప్పస్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఉపాధ్యాయులు శ్యామల, రామయ్యలను పూలమాలలు, శాలువాలు వేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రమేష్‌నాయుడు, ఉపాధ్యాయులు ఇందిరా, ప్రియాంక, ప్రమీల, మహారాజు, శ్యామల, రామయ్య, గురురాజ, ప్రవీణ, గీత, అశ్విని, గోవిందు, రామకృష్ణ, అనిల్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డు అయిన ఉపాధ్యాయురాలికి సన్మాణం

**క్రిష్ణగిరి, పిభ్రవరి28, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న రా ణి కల్పనా శుక్రవారం రోజు పదవి విరమణ చేశారు.ఈ సందర్భంగా తోటి ఉపాధ్యాయు లు,రిటైర్డు ఉపాధ్యాయులు,ప్రజాప్రతినిధులు సన్మాణం చేశారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైదన్నారు.సమాజం బాగుండాలంటే అద్భుతాలు సాదించాలంటే వీరితోనే సాధ్యపడుతుందన్నారు.ఎవరు ఎంత పెద్ద ఉద్యోగమైన ఎంత ఉన్నత స్థాయికి ఎదిగిన అది ఉపాధ్యాయుల ద్వారనే సాధ్యపడుతుందన్నారు. 35 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి ఎంతో మంది విద్యార్థులకు విద్యను అందించా రన్నారు.గ్రామ సర్పంచు వరలక్ష్మి,ఉపాధ్యాయులు ద్వారనాథ్ శాస్త్రి,విజయలక్ష్మి,కల్లూరు యం.ఇ.ఓ2 వనజకుమారి, పాఠశాల ఛైర్మన్ దాదాభాషా,గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గుంటూర్‌లో గుండెపోటుతో వలస కూలీ మృతి

**–వీదిన పడ్డ వలస కూలీ కుటుంబం**

**గోనెగండ్ల ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** బతకు జీవుడా అంటు కడుపు చేత పట్టుకొని వలస వెళ్లిన చోట కూడా విధి చిన్న చూపు చూసింది.పొలం పని ముగించుకొని ఇంటి రాగానే కూలీ గు ండె పోటుతో మృతి చెందిన సంఘటన జరిగింది.దీంతో ఆ నిరుపేద కూలీ కుటుంబం ఇంటి పెద్దదిక్కును కోల్పోయి వీదిన పడింది.మండల కేంద్రమైన గోనెగండ్లకు చెందిన హుస్సేన్‌గౌడ్ (34) భార్య విరుపాక్షమ్మ,ఒక కూతురు ఉన్నారు.గత ఆరేళ్ల క్రితం ఉన్న ఒక్క కుమారుదు మృతి చెందాడు,వీరికి పొలం,స్వంత ఇళ్లు లేవు,కూలీ పనులు చేసి జీవనం సాగించే వారు.గ్రామంలో కూలీ పనులు లేక పోవడంతో బతుకు తెరువు కోసం కడుపు చేత పట్టుకొని గుంటూరు జిల్లా ఎన్నెకండ్ల మండలం గార్లదిన్నెలో మిరప పంటను కోసే పనులకు గాను గత నెల కుటుంసభ్యులతో కలసి హుస్సేన్‌గౌడ్ వెళ్లాడు.అయితే శుక్రవారం రాత్రి పొలంలో పనులు ముగించుకొని తాను ఉన్న ఇంటి దగ్గర కు రాగానే గుండెపోటు తీ వ్రమైంది.దీంతో అక్కడ వైద్యపరీక్షలు చేయించే లోపే మృతి చెందాడు.దీంతో మృతి చెందిన హుస్సేన్‌గౌడ్ శనివారం స్వంత గ్రామానికి తీసుకువచ్చి దహన సంస్కారాలు చేశారు.అయితే ఇంటికి ఉన్న ఒక్క పెద్దదిక్కు మృతి చెందడం స్వంత ఇళ్లు లేక పోవడం భూమి లేక పోవడంతో ఆ నిరు పేద కుటుంబం వీదిన పడిందని గ్రామస్థులు సానుభూతి వ్యక్తం చేసున్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**– ఏడు మంది సచివాలయ ఉద్యోగులకు మెమోలు జారీ చేసిన ఎంపీడీఓ**



**హొలహర్వి, ఫిబ్రవరి28, ప్రభాతవార్త;** సచివాలయ ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీఓ వరలక్ష్మి హెచ్చరించారు. శుక్రవారం బాపురం సచివాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో ఉద్యోగుల పనితీరును తదితర సమస్యలపై ఆమె ఆరా తీశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటింటి సర్వే పట్ల నిర్లక్ష్యం చేయడంతో సచివాలయంలో ఎవరూ లేకపోవడంతో అలాగే సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించడంలేదన్న ఆరోపణలు రావడంతో ఏడు మంది సచివాలయ ఉద్యోగులు వెల్ఫేర్ అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఏఎన్ఎం, అగ్రికల్చర్ అసిస్టెంట్, మహిళా పోలీస్‌తో పాటు మరో ఇద్దరికి మెమోలు జారీ చేసినట్లు తెలిపారు. సర్వే నిర్వహించకుండా విధుల పట్ల నిర్లక్ష్యం చేసిన సచివాలయ ఉద్యోగులపై జిల్లా పరిషత్ సీఈఓకు రిపోర్టు పెట్టినట్లు తెలిపారు. గూళ్యం-3 సచివాలయంలో ఉద్యోగులు ఫీల్డ్ వర్క్ పేరుతో విధులకు గైర్హాజరవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. ఫీల్డ్ వర్క్ పేరుతో విధులకు దుమ్మా కొడితే షోకాజ్ నోటీసులు జారీకి కలెక్టర్‌కు సరెండ్ చేస్తామని హెచ్చరించారు. వివిధ పనులపై సచివాలయంకు వచ్చిన ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం రికార్డులు పరిశీలించారు.

## ఖాళీ కుర్చీకి అర్జీ అందించిన రైతులు

**– సమాచారం లేకుండా భూ సర్వే ఎలా చేస్తారని మండిపడుతున్న రైతులు**



**మద్దికెర, ఫిబ్రవరి28, ప్రభాతవార్త;** మండలంలోని పెరవలి గ్రామానికి చెందిన భోజురెడ్డి గోవింద్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి అనే రైతులు వారి పొలాలకు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా భూసర్వే చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో అనేక కుటుంబాలకు ఇలాగే జరుగుతుందని అర్జీ ఇవ్వడానికి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి రాగా అక్కడ ఏ అధికారి కనిపించకపోవంతో డిప్యూటీ తహసీల్దార్ కుర్చీకి అర్జీ ఇచ్చి అక్కడే పెట్టడం జరిగిందని తెలిపారు. రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇష్టం వచ్చినట్లుగా అధికారులు భూ సర్వే చేసుకుంటూ వెళ్తున్నారని వారు వాపోయారు.

## బీసీ సంక్షేమ కోసం అధిక ప్రాధాన్యత

**గోనెగండ్ల ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం 2025-26 కు శుక్రవారం ప్రవేశపెట్టన బడ్జెట్ జనరంజకంగా ఉందని సంక్షేమం,అభివృద్దే ధ్యేయంగా కేటాయింపులు చేసిందని రాష్ట్ర కురువ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ అన్నారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలుకు బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు.అన్నదాత సుఖీభవ.తల్లికివందనం,పథకాలకు బడ్జెట్‌లో కేటాయింపులలో కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధి ప్రదర్శించిదని తెలిపారు.బీసీ సంక్షేమానికి సబ్‌ప్లాన్ ద్వారా బడ్జెట్‌లో పెద్ద పీట వేశారని.అలాగే ఎస్సీ,ఎస్టీ మైనార్టీ అభివృద్ధికి బాటలు వేశారని తెలిపారు. బీసీ ఎస్సీ,ఎస్టీ స్కాలర్ షిప్స్‌కోసం రూ.3,377 కోట్లు కేటాయించారన్నారు.బీసీ సంక్షేమకు రూ.23,260 కోట్లు కేటాయించిన ఘనత కూటమీ ప్రభుత్వంకు మాత్రమే దక్కుతుందన్నారు.రైతుల కోసం ఎరువులు నిర్వహణ కోసం రూ.40 కోట్లు,ప్రకృతి వ్యవసాయ ప్రోత్సహంకు రూ.61 కోట్లు,వ్యవసాయ యంత్రాల రాయితీకి రూ.139 కోట్లు కేటాయించారని అన్నారు.ఈ ఏడాది ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ నిరుపేద బడ్జెట్ అని ఎంతో బాగుందన్ని కొనియాడారు.

## జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సాయం

**– జర్నలిస్టు గుత్తి రమేష్ మరణం బాధాకరం**

**మద్దికెర, ఫిబ్రవరి28, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరకు చెందిన జర్నలిస్టు గుత్తి రమేష్ ఇటీవల అకస్మాత్తుగా మరణించాడు. మద్దికెర సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయ నిర్వాహకుడు విజయ్‌ప్రసాద్ యాదవ్ రమేష్ కుటుంబ సభ్యులకు రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండి అనేక అక్రమాలను వెలికితీసి ప్రజలకు వార్తల రూపంలో తెలియజేసిన రమేష్ సేవలు మరువలేనివన్నారు. రమేష్ అకాల మరణం బాధాకరమన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. స్థానికులు విజయ్, హరీష్, సాయి, కృష్ణవేణి ఉన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషనల్ సైన్స్ డే



**బనగానపల్లె, ఫిబ్రవరి28, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషనల్ సైన్స్ డే శుక్రవారం నిర్వహించారు. నోబుల్ అవార్డు గ్రహీత, భారతరత్న సర్ సి.వి.రామన్ పేరు మీదు నేషనల్ సైన్స్ డే కార్యక్రమాని న్ని భౌతికశాస్త్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ ఉమామహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మహమ్మద్ గౌస్, డాక్టర్ ఉమామహేశ్వరరెడ్డిలు మాట్లాడుతూ ప్రపంచ శాస్త్రవేత్తల్లో గుర్తింపు పొందిన మహా వేధావి సర్ సి.వి.రామన్ వీరు ఆవిష్కరించిన రామన్ ఫలితం ప్రపంచ శాస్త్రవేత్తలకు పరిశోధనలకు తోడ్పడిందని చెప్పారు. దీని ఫలితంగా ఇప్పటికి అనేక పరిశోధనలు చేస్తున్నరని యువకులైన విద్యార్థులు సైన్స్ పై మంచి అవగాహనతో సరికొత్త ప్రయోగాలను చేసి భారతదేశ అభివృద్దిలో భాగం కావాలని వారు తెలియజేశారు. విద్యార్థులు గుర్తు పెట్టుకోవాల్సిన అంశం సైన్స్ ఎంతో అభివృద్ధి చెందుతుంది కావునా విద్యార్థులు కూడా కొత్త కొత్త అంశాలను అన్వేషణ చేస్తూ మంచి సైంటిస్ట్‌లుగా దేశానికి సేవ చేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బడే సాహెబ్, సూర్యనారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, నాగరాజారెడ్డి, రామన్న, ఉమాశంకర్ మరియు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విజ్ఞానశాస్త్రం పై మక్కువ పెంచుకోవాలి

**బనగానపల్లె, ఫిబ్రవరి28, ప్రభాతవార్త:**

ప్రతి విద్యార్థి విజ్ఞానశాస్త్రం పై మక్కువ పెంచుకోవాలని తద్వారా నూతన ఆవిష్కరణలకు ఆస్కారం ఉంటుందని ప్రభుత్వం బాలుర ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు బి.మాధవస్వామి తెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులు బి.మాధవస్వామి, ఈ.బాల ఓబుళమ్మల ఆధ్వర్యంలో విజ్ఞానశాస్త్ర ప్రదర్శన శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాధవస్వామి మాట్లాడుతూ ప్రదర్శనలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు, విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శన తిలకించడం జరిగిందన్నారు. జాతీయ సైన్స్ డే యొక్క విశిష్ఠతను, సైన్స్ యొక్క గొప్పతనాన్ని వివిధ ప్రదర్శనల యొక్క వివరణ మోడల్‌గా ఉన్న విద్యార్థులు సైన్స్ ఉపాధ్యాయులు వివరించడం జరిగిందన్నారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు విజ్ఞాన సముపార్జన కలిగి సంతృప్తితో తిలకించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిఫ్, లక్ష్మణమూర్తి, సుదర్శన్, స్వర్ణలత, వరలక్ష్మి, రేణుకావేది, బేగం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**నందికొట్కూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ డా.ఆర్.సునీత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కర్నూలు కె.వి.ఆర్.ప్రభుత్వ మహిళాడిగ్రీ కళాశాల భౌతికశాస్త్ర ఉపన్యాసకులు జి.మహబూబ్‌బాష మాట్లాడుతు రామన్ ఎఫెక్ట్ ప్యారడే సూత్రాలు,న్యూటన్‌సూత్రాల గురించి వివరించారు.యు.జి.సి.అందిస్తున్న ప్రోత్సాహలను అందిపుచ్చుకొని శాస్త్ర పరిశోధనలో ముందుకు వెళ్ళాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. సైన్స్ క్విజ్ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి.రవీంద్రనాథ్‌రెడ్డి, భౌతిక శాస్త్ర విభాగాధిపతి డా.తలాబ్ పర్వీన్, ఐ.క్యూ.ఏ.ఇ.కో-ఆర్డినేటర్ డా.బి.పరిమళాదేవి, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనార్టీ సంక్షేమం కోసం బడ్జెట్‌లో రూ.5,434 కోట్ల నిధులు

**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్తః** మైనార్టీ సంక్షేమం కోసం బడ్జెట్‌లో కూటమి ప్రభుత్వం రూ.5,434 కోట్ల నిధులు కేటాయించడం హర్షించదగ్గవిషయమని టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ అర్గనైజింగ్ సెక్రెటరీ సూరి మనూ ్సర్ అలిఖాన్ పేర్కొన్నారు. ఈసందర ్బంగా చంద్రబాబు నాయకత ్వంలో దేశంలోనే మొదటిసారిగా అత్యధిక నిధులను మైనార్టీ సంక్షేమానికి నిధులు కేటాయించిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు. ఈసందర ్బంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముస్లీం సమాజం తరుపున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఈవిజయంలో కీలకపాత్ర పోషించిన మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**– ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్**



**పత్తికొండ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** వేసవి కాలం ప్రారంభమయినందున గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ అధికారులకు సూచించారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ వసతి గృహంలో నియోజకవర్గస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు నియోజకవర్గం పత్తికొండ, మద్దికేర, క్రిష్ణగిరి,వెల్దుర్థి మండలాలలో ఏ గ్రామంలోనైన తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలనితెలిపారు. పట్టణంలో రెండు రోజులకు ఒక సారి తప్పని సరిగా తాగు నీరు సరఫరా చేయాలని ఆదేశించారు.పట్టణానికి పందికొన రిజర్వాయర్ నుండి తాగునీరు ఇవ్వాలని, ప్రస్తుతం గ్రామాల్లో ఎన్ని రోజులకు తాగునీటిని సరఫరా చేస్తున్నారని,భూగర్భజలాలు అడగంటే అవకాశం ఉన్నందున నీటి సమస్య ఉత్పన్నమయ్యే గ్రామాలను ముందే గుర్తించి బోర్లను లోతు తవ్వడం, కొత్తబోర్లు అవ్వసరమయ్యే ప్రాంతాలను పరిశీలించాలనా న్నరు. అలాగే కొన్ని గ్రామాల్లో పారిశుధ్యం లోపం కనిపిస్తున్నదని పంచాయితీ కార్యదర్శిలు వారంలో నాలుగు రోజులు ఆయా గ్రామాల్లో పర్యటించి పనులు చేయించాలన్నారు. తుగ్గలి మండలం పరిధిలోని గిరిజన గ్రామాలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. పత్తికొండ చెరువు అలుగు ప్రాంతంలో రెండున్న ఎకరాలు ఆక్రమణకు గురి అయ్యాయని దీనిపై జలవనరులశాఖ గ్రామ పంచాయితీ సంయుక్తంగా సర్వే నిర్వహించి ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పశువైద్యం, ప్రజల వైద్యం వారి ఇళ్ళ వద్దకే అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ భరత్‌నాయక్, ఇరిగేషన్, ఆర్‌ఢభ్ల్యూఎస్, పంచాయితీరాజ్, అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి ఇద్దరి పరిస్థితి విషమం

**నందికొట్కూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల దగ్గర నేషనల్ హైవే పై జరిగిన రోడ్డు ప్రమాదంలో స్కూటర్ కారు ఢీ కొనడంతో ఒక విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరు తవ్రగాయాలకు గురి కాగా ఒకరి పరిస్థితి ఆంధోళరన కరంగా ఉన్నట్లుగా భంధువులు తెలిపారు. గురువారం రాత్రి మోటారు సైకిల్‌పై పట్టణంలోని శ్రీనవనంది హైస్కూల్ నందు 8వ తరగతి చదువుతున్న అబ్దుల్లా, విజయవాణిలో 9 వ తరగతి చదువుతున్న శ్రీకాంత్, కుమార్ అనే విద్యార్థులు స్కూటర్‌పై హైవేలో వెళుతుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. దీంతో అబ్దుల్లా మృతి చెందగా మిగిలిన ఇద్దరిని మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు విచారణ చేస్తున్నట్లుగా తెలిపారు.

## రెడిమెడ్ దస్తుల రాకతో దర్జిల బ్రతుకుల్లో చీకట్లు

**కోవెలకుంట్ల, పిబ్రవరి 28, ప్రభాతవార్త**



కంప్యుటకు కాలానుగుణంగా రెడిమెడ్ దుస్తులు మార్కెట్‌లోకి రావడముతో దర్జిలబ్రతుకుల్లో చీకట్లు కమ్ముకున్నాయని రాయలఅసోసియేషన్ అద్యక్షుడు దిల్కుబాష అన్నారు. శుక్రవారము ప్రపంచ టైలర్స్ దినోత్సవము సందర్బముమలో కోవెలకుంట్ల పట్టణంలో రాయల్ అసోసియేషన్ అద్యక్షుడు దిల్కుబాష నేతృత్వంలో టైలర్సు దినోత్పవ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భముగా నిర్వహించే రూములోనే టైలర్సు దినోత్సవ కేక్ కట్ చేశారు ఈసందర్భముగా అయన మట్లాడుతూ కొత్తవస్త్రాలకు కొలతలు కళ్లతోనే కొలిచే కత్తెర పెట్టి గాయము చేసిన వస్త్రానికి కొత్త హంగులతో దారపు చికిత్సలే చేసి తనువులకు తగినటుగా అమర్చి పెట్టుతున్నామన్నారు. కంటి చూపుకు పరిక్షలను పెట్టుకుంటూ చిన్న రంద్రములో కళ్లలంతా దూర్చి కడుపు ప్రేగులను బయటకి లాగి వేస్తున్నాము అయిన కడపు నిండటము లేదు. కంప్యుటరు కాలంలో రెడిమెడ్ దుస్తులు తయారితో మా బ్రతుకులు రోడ్డు బడ్డాయని అయిన తాము నేర్చుకున్న విద్యతో బ్రతుకుబండిని లాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రసిడెంట్ మదుసూదనరెడ్డి ట్రెజర్‌రు డివేశేనయ్య(వేస్టండ్ టైలరు) గు ంజపాడు బాషా,నూరుభాష, సుదాటైలర్సు, రాముడు,బ్రహ్మం, పరందాయమయ్య, చిన్నదస్తగిరి,పెద్దదస్తగిరి జలోదోరిశి ఓబులేసు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గాడిచర్ల హరిసర్వోత్తమరావు వర్థంతి

**వెలుగోడు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్తః** గాడిచర్ల హరిసర్వోత్తమరావు 66వ వర్థంతివేడుకలను శుక్రవారం గ్రంధాలయ అధికారి సుమలత అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హరిసర్వోత్తమరావు విగ్రహానికి మాజీ సర ్పంచ్ అబ్దుల్ కలామ్, పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర ్బంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు రఘురాముడు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గ్రంధాలయ అభివృద్ధికి, విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువరాని అన్నారు. ఈకార్యక్రమంలో మెడికల్ స్టోర్ రాము, నాగేశ్వర్‌రావు, శివుడు, షాలు బాష, నాగేంద్ర గ్రంధాలయ పాఠకులు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్సు దినోత్సవ వేడుకలు

**కోవెలకుంట్ల, పిబ్రవరి 18, ప్రభాతవార్త**

జాతీయ సైన్సు దినోత్పవాన్ని పురస్కరించుకుని అయా ప్రభుత్వం ప్రవేటు పాటశాల్లో ఘనంగా సైన్సు దినోత్పవ వేడుకలు నిర్వహించారు. అందులో బాగంగా ప్రభుత్వం ఉన్నత పాఠశాల్లో ప్రదానోపాద్యాయులు రాజయ్య నేతృత్వంలో వేడుకలు నిర్వహించారు.అలాగే సప్తగిరి పాఠశాల్లో కరస్పాడెంట్ నాగేశ్వరరెడ్డి సారథ్యంలో చిదానంద పాఠశాల్లో కరస్పాడెంట్ గురుస్వామి నేతృత్వంలో వికాస్ పబ్లిక్ స్కూల్లో కరస్పాడెంట్ వినోద్‌కుమారు అద్వర్యంలో అదర్శ పాటశాల్లో కరస్పాడెంట్ శ్రీనివాసయాదవ్‌నేతృత్వంలో ఈ సైన్సు దినోత్పవ వేడుకలు నిర్వహించారు

## బిణిగేరిలో అంతరాష్ట్ర స్థాయి ఎద్దుల పోటీల బలప్రదర్శన



**ఆస్పరి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** మండల పరిదిలోని బిణిగేరి గ్రామంలోని సమీప కొండల్లో వెలసిన శ్రీపంచలింగేశ్వరస్వామి శివరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఆలయ కమిటీ నిర్వాహకులు శ్రీనపివాస నాయన, రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎద్దుల బలప్రదర్శన పోటీలను ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు రైతుల సంభరాల కోసం వారిని ప్రోత్సాహించేందుకు ఇలాంటి పోటీలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈ పోటీలకు 8 జతల ఎద్దులు పాల్గొన్నాయని నిర్వాహకులు తెలిపారు. మొదటి బహుమతి కర్నూలు జిల్లా హెచ్ కైరవాడికి చెందిన లక్ష్మన్న అనే రైతు కు చెందిన జత 3768 రూ.50 వేలు దాత ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, రెండవ బహుమతి కర్నూలు జిల్లా నందవరం గ్రామానికి చెందిన మహేష్‌కు చెందిన జత 3624 అడుగులు లాగి రూ.40 వేలు టిడిపి నాయకులు , మూడవ బహుమతి కర్నూలు జిల్లా యనగండ్ల గ్రామానికి చెందిన బాయికాటి బొడ్డన్న ఎద్దులు 33471 అడుగులు లాగాఇ రూ.30 వేలు దాత జడ్పీటిసి దొరబాబు, నాలుగవ బహుమతి బళ్ళారి, అనంతపురం జిల్లాకు చెందిన రైతులు రమేష్‌బాబు, అనిల్‌కుమార్ ఎద్దుల జత 3346 రూ.20 వేలు దాత ఎం.పి.పి.సుంకర ఉమాదేవి, రామాంజనేయులు దాతలు అందజేశారు. పాల్గొన్న జట్లకు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేష్, ప్రముఖఖ వ్యాపారవేత్త విట్టా రమేష్‌కుమార్,వైప్రతాప్, వైకాపా కన్వీనర్ బసవరాజు వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీల్లో విజేతగా వృషబాలు

**పాములపాడు (రూరల్), ఫిబ్రవరి 28, ప్రభాతవార్తః** మహాశివరాత్రి సందర ్బంగా ఇస్కాల గ్రామంలో వృషభాలకు బండలాగుడు పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందికోట్కూరు నియోజకవర్గ టిడిపి నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి పోటీలను ప్రారంభించారు. ఈపోటీల్లో 10 జతల వృషబాలు పొల్గొన్నారు. మొదటి బహుమతి వేంపెంట గ్రామానికి చెందిన నెమలి రమణారెడ్డి వృషబాలకు రూ.40,016లు అందజేశారు. రెండవ బహుమతిగా వనపర్తి జిల్లా అరెపల్లి గ్రామం తిరుపతయ్య వృషభాలకు రూ.30,016లు అందజేశారు. మూడవ బహుమతిగా నంద్యాల మండలం కానాల గ్రామం సుబ్రమణ్యం వృషబాలకు రూ.20,016లు అందజేశారు.నాల్గొవ బహుమతి మల్లెం గ్రామానికి చెందిన షేక్ మహాబూబ్ బాష వృషబాలకు రూ.15,016లు అందజేశారు. ఈసందర ్బంగా సురేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ వృషబాల పోటీలు తెలుగు రాష్ట్రాల సాంప్రదాయానికి చిహ్నం అన్నారు. పండుగల సందర్బంగా వృషబాల పోటీలు నిర్వహించడం తరతరాల నుండి వస్తున్న అనవాయితీ అని ఇలాంటి కార్యక్రమాలు చేయడం గ్రామల్లో ఎంతో సంతోసించదగ్గ విషయం అన్నారు. వృషబాల పోటీలను ప్రొత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కార్య క్రమంలో టిడిపి మండల నాయకులు హరినాథ్‌రెడ్డి, కొత్తపల్లి మండల టిడిపి కన్వీనర్ నారపురెడ్డి, టిడిపి నాయకులు ఏరువ నాగలక్ష్మీరెడ్డి, రమణారెడ్డి, లింగస్వామి, వివిధ గ్రామాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా బ్రహ్మగుండేశ్వరుని రథోత్సవం

**– భక్తులతో కిటకిటలాడిన బ్రహ్మగుండం...**
**– నేడు వసంతోత్సవం, బండలాగుడు పోటీలు...**
**వెల్దుర్తి, ఫిబ్రవరి28, ప్రభాతవార్త**

వెల్దుర్తి పట్టణానికి 4 కిలోమీటర్ల దూరంలో వెలసిన బ్రహ్మగుండ పుణ్యక్షేత్రంలో శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామపెద్దలు బొమ్మన రాజశేఖర్‌రెడ్డి, సిఎఫ్ఓ టి.హనుమంతరావు, ఆలయ ఇఓ ఆంజనేయులు ఆధ్వర్యంలో బ్రహ్మగుండేశ్వరుని రథోత్సవ కార్యక్రమం శుక్రవారం అశేషభక్త జనుల నడుమ జరిపించారు. శ్రీకామేశ్వరిదేవి సహిత బ్రహేశ్వరస్వామి రథోత్సవం సాయంత్రం5.25 నిమిషాలకు అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ బ్రహ్మేశ్వరస్వామి, గంగాదేవి, గౌరీదేవి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ప్రత్యేకపూజలు జరిపించారు. రథం చుట్టూ ఉత్సవమూర్తుల ప్రదక్షిణలు చేయించి రథంపై కూర్చొబెట్టారు. వేదపండితులు, అర్చకులు యార్లపాటి శ్రీధర్‌శర్మ, శివ, నాగరాజుల మంత్రోచ్ఛరణల మధ్య అశేషజనవాహిని, శివభక్తుల హరహర మహాదేవ నామస్మరణతో బ్రహేశ్వరుని రథం ముందుకు కదిలింది. ఈ కార్యక్రమంలో ముందుగా గ్రామపెద్దలు మాజీ ఎంపిపి బొమ్మనదశరథరామి రెడ్డి, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ రథానికి పూజలు చేశారు. అనంతరం వేదపండితులు హారతి ఇచ్చిన తరువాత రథం కదిలించారు. రథం ముందు నందికోలాసేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయకట్లు, ఆలయ సిబ్బంది మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు. వెల్దుర్తి సిఐ మధుసూధన్‌రావు ఆధ్వర్యంలో వెల్దుర్తి ఎస్సై అశోక్‌తో పాటు పోలీసు సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు చర్యలు చేపట్టారు.

**–నేడు వసంతోత్సం..**

శివరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం ఆలయ ప్రాంగణంలో వసంతోత్సవం, రాత్రి గ్రామపు రవీధుల్లో గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఛైర్మెన్, ఇఓలు తెలిపారు. ఈ ఉత్సవాలకు గ్రామపెద్దలు, ఆయకట్లవారు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

**–నేడు అంతరాష్ట్రస్థాయి రైతు సంబరాలను విజయవంతం చేయండిః గ్రామపెద్దలు బొమ్మన రాజశేఖర్‌రెడ్డి**

శ్రీ కామేశ్వరి దేవి సహిత బ్రహ్మేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మార్చి 1న శనివారం నిర్వహించే అంతరాష్ట్రస్థాయి రైతు సంబరాలను విజయవంతం చేయాలని గ్రామపెద్దలు బొమ్మన రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ (సీనియర్ క్యాటగిరి విభాగం) ఒంగోలు జాతి ఎద్దుల ప్రదర్శన బ్రహ్మగుండంలో ఉంటుందన్నారు. ఈ పోటీలకు పత్తికొండ ఎమ్మెల్యే



కెఇ శ్యాంబాబు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నార న్నారు. ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు జిల్లా, మండల తెదేపా నాయకులతో కలిసి ఈ పోటీలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.50,116లు (దాతలు యిద్దెం నాగప్ప కుమారుడు యిద్దెం వెంకటరమణ) ,రెండో బహుమతి రూ.40,116లు (దాతలు మానవపాటి మదన్ గోపాల్‌రెడ్డి, రెవెన్యూ సర్వేయర్), మూడో బహుమతి రూ.30,116లు (దాతలు గొల్ల చిన్నఓబులేసు కుమారుడు గౌండ విజయ్), నాలుగో బహుమతి రూ.20,116లు(దాతలు బొంబాయి బాష), ఐదోబహుమతి రూ.10,116లు(దాతలు రామక్రిష్ణారెడ్డి, మహేశ్వరహోటల్, మేఘన జీన్స్ వేర్) ఉన్నారన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే వారు మార్చి1న ఉదయం 6గంటలలోపు రూ.600 రుపాయలు ప్రవేశరుసుము చెల్లించి పేర్ల నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు బొమ్మన రాజశేఖర్‌రెడ్డి-8309494022 అనే నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

# రాష్ట్ర బడ్జెట్లో ముస్లిం మైనారిటీల సంక్షేమానికి 5434 కోట్లు..

**: సి ఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపిన ముస్లిం మైనార్టీలు..**

**హోళగుంద, ఫిబ్రవరి 28(ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్లో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి 5434 కోట్ల రూపాయలు కేటాయించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు హోళగుంద ముస్లిం మైనార్టీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, కృషి చేసిన మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని మరోసారి రుజువైందని అన్నారు. ఇటీవలే మసీదులలో ఇమామ్, మోజన్ లకు గౌరవ వేతనంతో పాటు మసీదుల నిర్వహణ కొరకు నిధులు కేటాయించడం, ఇప్పుడు రాష్ట్ర బడ్జెట్లో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి 5434 కోట్లు నిధులు కేటాయించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారని, 3.22 లక్షల కోట్ల బడ్జెట్ తో ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి సీఎం చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని అన్నారు. అదేవిధంగా రైతుల కొరకు వ్యవసాయ రంగానికి 48 వేల కోట్ల నిధులు కేటాయించడం, ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం పథకం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, మత్స్యకార భరోసా వంటి వివిధ ప్రజా సంక్షేమ పథకాలకు బడ్జెట్లో నిధులు కేటాయించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ముస్లింల సంక్షేమానికి ఏ ప్రభుత్వం కూడా ఇంత పెద్ద మొత్తంలో బడ్జెట్ కేటాయించలేదని, ముస్లిం మైనార్టీల సంక్షేమానికి, సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు అబ్దుల్ సుభాన్, సిబిఎన్ ఆర్మీ మోయిన్, శాలి మెహబూబ్ బాష, వలి, ఇలియాస్, తన్వీర్, అబ్దుల్ రహిమాన్, హేసన్, అమన్, సలీం, ఇబాదుల్లా, సుభాన్, ఫరూక్, చిన్న హేట సర్పంచ్ హెసన్, జఫ్రుల్ల, దూదేకుల సంఘం నాయకులు పీరా సాబ్, బడేసాబ్, హుస్సేన్ పీరా, సాయిబేష్, తదితరులు పాల్గొన్నారు.

# కుల మత భేదాలను చెయ్యొద్దుబ్రహ్మకుమారీలు

**హోళగుంద, ఫిబ్రవరి 28(ప్రభాతవార్త:** కుల మత భేదాలు చేయకుండా ప్రతి ఒక్కరు సోదర, సోదరి బావంతో మెలగాలని బ్రహ్మకుమారీలు భారతి, భాగ్యమ్మ, లక్ష్మి, రాజమ్మలు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రమైన హుళగుందలో మహ శివరాత్రిని పురస్కరించుకుని ఓం శాంతి ప్రజాపీతా బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో శివ జయంతి శాంతియాత్ర చేపట్టారు. బ్రహ్మకుమారీలు భక్తులకు భక్తి సందేశం ఇస్తూ శివరాత్రి విశిష్ఠత, ఆ పేరులోని పరమాంశం ఇతర అంశాల గురించి వివరించారు. కల్మషమైన ఈ సమాజాన్ని సన్మార్గంలో నడిపించే శక్తి కేవలం శివునికి మాత్రమే ఉందని చెప్పారు. అనంతరం ఓం శాంతి జెండనవిష్కరించి కేక్ కట్ చేశారు. శాంతి జెండాలతో గ్రామ పుర వీధులగుండా శాంతియాత్ర (ర్యాలి) నిర్వహించారు. చిన్నారులు కళనలు వట్టి భారీ ఈశ్వరుని లింగాకారాన్ని ట్రాక్టర్లు తీసుకెళ్తున్న దృశ్యం ప్రజలను అమితంగా ఆకట్టుకుంది. కార్యక్రమానికి స్థానిక పెద్దలు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# మోలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి.

**ఆదోని ఫిబ్రవరి28 ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ పరీక్షలను రాసే విద్యార్థులకు మోలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదోని శాసనసభ్యులు డా.పార్థసారధి ఆదేశానుసారం బిజెవైయం నాయకులు సబ్ కలెక్టర్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ మరియు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో వినతి పత్రం అందించారు. బిజెవైయం జిల్లా ప్రధాన కార్యదర్శి అంజయ్ కుమార్ మాట్లాడుతూ మార్చ్ 1వ తేదీ నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షలు ప్రారంభంకానున్న సందర్భంగా ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా తాగునీటి సదుపాయాలు ను ఏర్పాటు చేయాలని మరియు అన్ని ఎగ్జామ్స్ సెంటర్స్ కేంద్రాల దగ్గర సలువ పందిర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బిజెవైయం పెద్ద తుంబలం మండల అధ్యక్షులు బెస్త నాగరాజ్ మాట్లాడుతు విద్యార్థులు పరీక్షలు రాయడానికి వెళ్తున్న సమయంలో విద్యార్థులకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం సమస్య లేకుండా చూడాలి కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఆదోని సెంట్రల్ మండల అధ్యక్షులు నాగార్జున, బిజెవైయం మండల అధ్యక్షులు శివ, నరసింహ, కుమార్ మరియు చంద్ర పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధి కోసమే సైన్స్

**పాణ్యం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** సమాజ అభివృద్ధి కోసం తద్వారా దేశాభివృద్ధిలో సైన్స్ పాత్ర ఎనలేనిదని నంద్యాల జిల్లా జనార్దన్ రెడ్డి అన్నారు. ఈరోజు మండలంలోని ప్రముఖ విద్యా సంస్థ అయిన విజయానికేతన్ పాఠశాలలో సైన్స్ డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకత శక్తిని వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు చక్కగా ఉపయోగపడతాయని ఆయన అన్నారు. పాఠశాల డైరెక్టర్



విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ నాటి శూన్యం నుండి నేటి అభివృద్ధి వరకు సైన్స్ ఎంతో అభివృద్ధి సాధించిందని అలాగే సైన్స్ సమాజాభివృద్ధికి పాటుపడాలని అలా కాకుండా వినాశనానికి దారి తీయకూడదని చెప్పారు. ఈ రోజుల్లో సెల్ లను అవసరం మేరకే వినియోగించుకోవాలని అంతకుమించి విపత్కర పరిస్థితిలో కోసం సెల్ ను వినియోగించుకోకూడదని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రదర్శనలు అందరిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో శ్రీమతి సంధ్య, పాఠశాల అకాడమిక్ ఇంచార్జ్ మురారి వేణుగోపాల్ ,హాస్టల్ ఇన్చార్జ్ రాజశేఖర్ రెడ్డి, కోఆర్డినేటర్లు బ్రహ్మం మరియు జహీర్ సైన్సు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా పాణికేశ్వరుని తిరుణాల

**పాణ్యం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**

పాణ్యం మండలంలోని పాణ్యం గ్రామంలో ప్రసిద్ధ సేవ క్షేత్రం శ్రీ పాణికేశ్వర స్వామి తిరుణాల సాయం కాలం అంగరంగ వైభవంగా జరిగింది. దేవస్థాన ఈవో సువర్ణ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా గ్రామ పురవీధుల్లో చెప్పారు. తిరుణాలలో చెక్కభజన అందర్నీ ఆకట్టుకుంది .పాణ్యం పోలీసు వారు ఎటువంటి అమాంజనేయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు తిరుణాల సందర్భంగా జనం విపరీతంగా తండో పతండాలుగా తరలివచ్చారు. ఈ కార్య క్రమంలో అర్చకులు భాస్కరాచారి శంకరాచారి దేవస్థాన సిబ్బంది తిరుమలయ్య ,మద్దిలేటి పాల్గొన్నారు



# నేమకల్ లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




**చిప్పగిరి, ఫిబ్రవరి, 28, ప్రభాతవార్త :** చిప్పగిరి మండల పరిధిలోని నెమకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సోమలింగప్ప ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సోమలింగప్ప మాట్లాడుతూ సైన్స్.. నిజమని, నిరూపితమైనదని ఎటువంటి మాయలు, మర్మాలు లేని శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానానికి నిలువెత్తు నిదర్శనం అని తెలిపారు. ప్రపంచం ఆధునిక యుగంలో అడుగిడుతున్న తరుణంలో సైన్స్ ఆవిష్కరణలు మనిషి మేధో సంపత్తి కి తార్కానాలన్నారు. సైన్స్ ను మనిషి మనుగడకు ఉపయోగించుకుంటే లాభమని..అదే సైన్సును ప్రకృతి, జీవ వినాశనానికి ఉపయోగించుకుంటే భూ మండలం మీద మనిషి మనుగడే ప్రశ్నార్థకమవుతుందన్నారు. కార్యక్రమంలో మరో సైన్సు ఉపాధ్యాయులు రంగస్వామి, తెలుగు ఉపాధ్యాయులు బసవరాజు, ఇంగ్లీషు ఉపాధ్యాయులు యాసిన్ భాషా, బాబాసాహెబ్, గణిత ఉపాధ్యాయులు ఏ సోమలింగప్ప, మల్లయ్య, సూర్యనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయుడు మహమ్మద్ భాష, హిందీ ఉపాధ్యాయిని సుభాషిని పాల్గొన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థుల చే ఏర్పాటుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్ అందరినీ ఆకట్టుకుంది.

# 80 శాతం రి సర్వే పూర్తి చేశాం

**: తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్**

**చిప్పగిరి, ఫిబ్రవరి, 28, ప్రభాతవార్త :** మండలంలో 80 శాతం రీసర్వే పూర్తి చేసినట్లు తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్ శుక్రవారం బంటన హాల్ గ్రామంలో చేపడుతున్న రీ సర్వేను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ, రీ సర్వేలో తప్పులు ఉండకుండా చూసుకోవాలని తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్ విఆర్ఓ మీనాకు, సర్వేయర్లకు సూచించారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక పొలమును సర్వే చేస్తున్న సమయంలో ఇరువైపులా ఉన్న రైతులందరికీ కూడా సమాచారం ఇచ్చి కొలతలు వేయాలని, అప్పుడే సమస్య రాకుండా ఉంటుందన్నారు. రైతులందరికీ కూడా ముందుగానే సమాచారం ఇస్తున్నందువలన ఈరోజు వరకు సమస్యలు లేకుండా దాదాపు 80 శాతం రీ సర్వే పూర్తయిందన్నారు. మా సిబ్బందికి రైతులందరూ కూడా సహకరించి రీ సర్వే పనులను వందకు వందశాతం పూర్తి చేస్తామన్నారు. మండల సీనియర్ సర్వేయర్ నారాయణ ,వీఆర్వోలు పెద్దన్న, వన్నూరు విలేజ్ సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.



# కేశవ మెమోరియల్ స్కూల్ లో సైన్స్ డే

**కర్నూల్ హాస్పిటల్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** ఈరోజు కర్నూలు నగరంలోని బుధవారం పేటలో గల కేశవ మెమోరియల్ హైస్కూల్లో సైన్స్ మేళా నిర్వహించడం జరిగింది. ఈమెయిల్ కు ముఖ్య అతిథిగా స్కూల్ సెక్రెటరీ గుప్తా ప్రారంభించారు అనంతరం సైన్స్ మేళా ఘనంగా జరిగింది ఈ సందర్భంగా పిల్లలకు ఉత్తమ ప్రాజెక్టుగా నిర్ణయించి పిల్లలకు ప్రోత్సాహకరంగా బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రెసిడెంట్ గుర్రప్ప మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ డే ప్రాముఖ్యత గురించి పిల్లలకు తెలియజేశాడుప్రధానోపాధ్యాయులు వివి సత్యనారాయణ ఇంకా రామకృష్ణయ్య న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈ సైన్స్ డే ఇంత విజయవంతంగా ముగియడానికి ఉపాధ్యాయులు ఎంతగానో తోడ్పడ్డారు అని అన్నారు



# మైపర్‌లో ఘనంగా సైన్స్ డే వేడుకలు

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 28, ప్రభాతవార్తః** నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు ఘనంగా సైన్స్ డే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో క్లస్టర్ యూనివర్సిటీ రిజిష్టర్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు ముఖ్యఅతిధిగా పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన వివిధ స్టాల్సిన పోస్టర్ ప్రజెంటేషన్‌లో వీక్షించి వారి అభినందించారు. సైన్స్ లేని జీవితాన్ని ఊహించలేమని ప్రతి విషయంలో సైన్స్ అంతర్గతంగా ఉంటుందని దాని ప్రతిఒక్కరు గుర్తించాల్సి ఉందని ఫార్మసీ రంగం నందు రీసెర్చ్ చాల అవకాశాలున్నాయని దాన్ని ప్రతి విద్యార్థి ఉపయోగించుకోవాలని అలాగే ఉద్యోగ అవకాశాలు ఫార్మ రంగంలో చాల ఉన్నాయని చెప్పారు. ఈకార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డా.స్టెల్లా సతీష్, ప్రిన్సిపాల్ డా.మహాలక్ష్మీ, వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సురేష్, అకాడమిక్ డీన్ రాజ్‌కుమార్, రఘువీర్, ఇతర అధ్యాపకులు అధ్యాత్మిక సిబ్బంది పాల్గొన్నారు.




# ఘనంగా గాడిచర్ల హరిసర్వోత్తమరావు వర్ధంతి

**వెలుగోడు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్తః** గాడిచర్ల హరిసర్వోత్తమరావు 66వ వర్ధంతివేడుకలను శుక్రవారం గ్రంధాలయ అధికారి సుమలత అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హరిసర్వోత్తమరావు విగ్రహానికి మాజీ సర ్పంచ్ అబ్దుల్ కలామ్, పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర ్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు రఘురాముడు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గ్రంధాలయ అభివృద్ధికి, విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువరాని అన్నారు. ఈకార్యక్రమంలో మెడికల్ స్టోర్ రాము, నాగేశ్వర్‌రావు, శివుడు, షాలు బాష, నాగేంద్ర గ్రంధాలయ పాఠకులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ చిన్నకు ఘన సన్మానం.

**ఆదోని ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** ఆదోని మున్సిపాలిటీ 18వ వార్డు ఎమ్ ఎమ్ కాలనీ కౌన్సిలర్ చిన్న ఆదోని దక్షిణ మండల ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా బిజెపి పార్టీ నాయకులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా చిన్న మాట్లాడుతూ నా మీద నమ్మకము తో భారతీయ జనతాపార్టీ ఉపాధ్యక్షులుగా నియమించిన ఎమ్మెల్యే పివి పార్థసారథికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని, అలాగే మా వార్డుతో పాటుగా మా దక్షిణ మండలములో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేసి ఎమ్మెల్యే పార్థ ఆలోచనలకు అనుగుణంగా పనిచేస్తానని చిన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో 35వ వార్డు అమరావతి నగర్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ, చిన్న పెండేకల్లు సర్పంచ్ భర్త చిలక జయరాం, ధనాపురం సర్పంచ్ చంద్రశేఖర్, కల్లుపోతుల సురేష్, రంగన్న యాదవ్, గోనబావి మాజీ ఎంపిటిసి గోవిందు, రంగస్వామి, వెల్లాల మధుసూదనశర్మ, రాజా, మొదలైన వారు పాల్గొన్నారు.

# తెర్నేకల్ జడ్‌పి హైస్కూల్ అభివృద్ధికి కృషి

**దేవనకొండ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



తెర్నేకల్ జడ్‌పి హైస్కూల్ అభివృద్ధికి కృషి చేస్తానని రిటైర్డ్ ఐపిఎస్ అధికారి యం నారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని తెర్నేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమస్యల పరిష్కారానికి విద్య అభివృద్ధికి రిటైర్డ్ ఐపిఎస్ అధికారి యం నారాయణ రూ.75వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల తెర్నేకల్ ఉద్యోగుల సంఘం ఆద్వర్యంలో విద్యార్థులతో ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించగా పలు సమస్యలను తన దృష్టికి తీసుకుని రావడం జరిగింది. అందులో భాగంగా పాఠశాలలో 500మంది విద్యార్థినీలకు సరైన మూత్రశాలలు లేక ఇబ్బంది పడుతున్నారని దానికి పరిష్కారంగా పాఠశాల ప్రహారీ గోడపై రేకులతో ఎత్తైన నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందన్నారు. తెర్నేకల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సుధాకర్ బాబు, ప్రధాన కార్యదర్శి వెంకప్ప, కోశాధికారి రాజశేఖర్, ఇతర నాయకులు మధుసూదన్, సురేష్ కుమార్‌లు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం ఇప్పటివరకు ఎన్నో కార్యక్రమాలను తెర్నేకల్ ఉద్యోగుల సంఘం తరుపున చేశామని ఇక ముందు కూడా ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని తెలియజేశారు.

# వైభవంగా శ్రీ సిద్దారుఢా స్వామి రథోత్సవ వేడుకలు

**– భారీగా హాజరైన భక్తులు**

**పెద్దకడుబూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడుబూరులో వెలసిన శ్రీశ్రీ సిద్దారుఢా స్వామి రథోత్సవ వేడుకలు శుక్రవారం సాయంత్రం అంగరంగ వైభవంగా జరిగాయి. రథోత్సవ వేడుకలు పురస్కరించుకుని స్వాముల వారికి ఉదయం నుండి భక్తులు వివిధ రకాల పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం భారీ ఊరేగింపుగా స్వాముల వారిని తీసుకొచ్చి రథోత్సవంపై కూర్చోబెట్టి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామపెద్ద రామలింగారెడ్డి ఇంటి నుండి పూర్ణకుంభం భాజాభజంత్రీల మధ్య తీసుకొచ్చి నైవేద్యం సమర్పించారు. తదనంతరం వేలాది మంది భక్తుల కరతాలధ్వనుల మధ్య రథోత్సవాన్ని లాగారు. రథోత్సవ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ కోసిగి సిఐ మంజునాథ్, ఎస్ఐ నిరంజన్‌రెడ్డిల ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తనయుడు యువనేత ప్రదీప్‌రెడ్డి, ఎంపిపి శ్రీవిద్య, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి, మాజీ ఎంపిపి శశిరేఖ, టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి సోదరుడు రామకృష్ణారెడ్డి మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న తిమ్మారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, టిడిపి నాయకులు మల్లికార్జున, ఆంజనేయులు, నరసన్న, అంజి తదితరులు పాల్గొన్నారు.



# పి కోటకొండలో డ్రైడే ఫ్రైడే

**దేవనకొండ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :**

మండలంలోని పి కోటకొండ గ్రామలో శుక్రవారం డ్రైడే ఫ్రైడే నిర్వహించినట్లు మలేరియా సబ్ యూనిట్ అధికారి సాయిబాబా తెలిపారు. వాటర్ శాంపిల్స్ సేకరించి పరిశీలించడంతో పాటు కాలువలలో లార్వాలను గుర్తించి ఏఎల్ఓ యాంటీ లార్వా ఆపరేషన్స్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల వల్ల కలుగు వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. పంచాయతీ కార్యదర్శి కాలువలను ఎప్పటికప్పుడు పూడికలు తీసేవిధంగా ఉంచేటట్లు చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సుంకన్న, వైద్య సిబ్బంది రంగస్వామి పాల్గొన్నారు.



# అట్టహాసంగా పొట్టేళ్ల పందెంపోటీలు ప్రారంభం

**పెద్దకడుబూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన పెద్దకడుబూరులో శ్రీశ్రీ సిద్ధారుఢా స్వామి రథోత్సవం సందర్భంగా మంత్రాలయం టిడిపి ఇంచార్జ రాఘవేంద్రరెడ్డి సహకారంతో నిర్వహించిన పొట్టేళ్ల పందెం పోటీలను రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. పొట్టేళ్ల పోటీలను నిర్వాహకులు నిష్పక్షపాతంగా నిర్వహించాలని గొడవలకు తావు లేకుండ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఇతర గ్రామాల నుండి పోటీల్లో పాల్గొనే వారి పట్ల సోదరభావం కలిగిఇ ఉండాలన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి, రెండవ, మూడవ బహుమతులుగా రూ.20వేలు, రూ.10వేలు, రూ.5వేలు అందించారు.

# అనుమతి లేని బయో మందులను విక్రయించరాదు

**వెలుగోడు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్తః** మండల కేంద్రంలోని ఎరువులు, పురుగుమందుల దుకాణాలను ఆత్మకూరు ఏడిఏ ఆంజనేయ, మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ శుక్రవారం అకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ అనుమతి లేని బయో మందులను విక్రయిస్తే కేసులు నమోదు చేయడంతో పాటు దుకాణాలను సీజ్ చేసి లైసెన్ ్సలను రద్దుచేస్తామని డీలర్లను హెచ్చరించారు.



రికార్డులను, స్టాక్ పాయింట్‌లను పరిశీలించారు. వీర బ్రహ్మేంద్ర ఫర్టిలైజర్స్ దుకాణం నందు రూ.29 లక్షల విలువైన 114 లీటరల అనుమతిలేదని బయో మందులను సీజ్‌చేసి విక్రయాలు నిలిపివేశారు. అలాగే జైకిసాన్, జువారి ఎరువుల దుకాణం నందు 65 లీటర్ల రూ.63,500ల విలువగల అనుమతిలేని బయో మందుల విక్రయాలను నిలిపివేశారు. అనుమతించబడిన జి-2, జి-3 పొందిన బయోమందులను మాత్రమే రైతులకు విక్రయించాలని డీలర్లను హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి అంజిత్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట

**దేవనకొండ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టి రూ.3,22,359కోట్ల రాష్ట్ర బడ్జెట్ సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేసిందని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ పోలవరంకు నిధులు కేటాయించడం, బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ సామాజిక వర్గాలకు నిధులు కేటాయించడంతో పాటు వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆరి ్థక మంత్రి పయ్యావుల కేశవ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.



# నాయి బ్రహ్మణుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

**– నాయిబ్రహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్**

**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్తః**

కూటమి ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌లో నాయి బ్రహ్మణుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించడం జరిగిందని నాయి బ్రహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయ్‌కుమార్ అన్నారు. అదరణ పథకాన్ని పునఃప్రారంభిస్తు పథకానికి రూ.1000 కోట్లు, నాయి బ్రహ్మణుల సెల్యూన్ షాపులకు ఉచిత విద్యుత్ 150 యూనిట్లు ఉండగా దాన్ని 200 యూనిట్లకు పెంచడం, నాయి బ్రహ్మణ సెల్యూన్ షాపులకు ఉచిత పథకానికి రూ.450 కోట్లు బడ్జెట్‌లో ప్రవేశపెట్టడం జరిగింద న్నారు. నాయి బ్రహ్మణుల అభివృద్ధికి కృషిచేస్తు బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి పయ్యావుల కేశవ్, సిఎం చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర నాయి బ్రహ్మణుల తరుపున రాష్ట్ర నాయి బ్రహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయ్‌కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్య క్రమంలో కమిటీ సభ్యులు సుబ్బయ్య, రామచంద్రుడు, బాల ఉషేనయ్య, రాంమోహన్, కిట్టు, సురేష్, శివ ప్రసాద్, అశోక్, ఈశ్వర్, బాలు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.



# బడ్జెట్‌లో బ్రహ్మణ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించడం హర్షించదగ్గ విషయం

**కరూ ్నలు విద్య, ఫిబ్రవరి 28, ప్రభాతవార్తః** రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో బ్రహ్మణ కార్పొరేషన్‌కు రూ.345.45 కోట్ల నిధులు కేటాయించిందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి కొణిదేల పవన్ కళ ్యాణ్‌కు ఏపీ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వెంకట రామరాజు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో కార్పొరేషన్‌కు నిధులు బదిలీచేసి అన్ని పథకాలను ప్రారంభించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాగరాజు, కృష్ణమూర్తి, వసంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలు పోయినా..మారని ప్రభుత్వాల తీరు..!

: కలుషితనీరు త్రాగి గందరగోళంలో కాలనీ ప్రజలు
: ప్రభుత్వానికి చెడ్డపేరు రాకూడదనే విషయంతోనే సర్దుబాటు
: మృతి చెందిన కుటుంబాలకు రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రజా సంఘాల డిమాండ్
: ఏదైన ప్రమాదం జరిగిన్నప్పుడే .. హడావిడి చేసే అధికార యంత్రాంగం



**ఆత్మకూరు,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:** ప్రజల ప్రాణాలు పోయిన ప్రభుత్వాల తీరు మారడం లేదు. కలుషితం నీరు త్రాగి గందరగోళంలో కాలనీ ప్రజలు ఉంటే ప్రజల దగ్గరకు వచ్చి భరోసా కల్పించాల్సిన జిల్లా అధికారులు అటూవైపు కన్నెత్తి చూడలేదు. కేవలం నామకువాస్తిగా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి కలుషితనీరు త్రాగలేదని ప్రకటనలు చేసి వెళ్లారు. పూర్తి విషయాలు కాలనీలో తిరుగుతే అధికారులకు అర్థం అయ్యేది. పురపాలక సంఘంలో డ్రైనేజి కాల్వలో పాతపైప్పులైనులు అధిక లీకేజి ఉండడంతో నీరు కలుషితం అయి దుర్వాషన వస్తుందని ప్రజలు చెప్పిన మాటలను అధికారులు తిప్పికొటేశారు. కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు రాకూడదనే ఉద్దేశంతోనా ప్రజల ప్రాణాలు పోయిన పర్వలేదు. అనుకుంటే దానికి ఎవరు ఏమి చేయలేరు. ఒకవైపు ప్రజా సంఘాల నాయకులు మృతి చెందిన ఇద్దరి కుటుంబాలకు రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు జరిగిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు అధికార యంత్రాంగం కలుషిత నీరు త్రాగలేదని చెప్పడం విడ్డూరంగా ఉంది. ఆత్మకూరు పురపాలక సంఘంలో గత పది రోజుల నుంచి డ్రైనేజి కాల్వలో పైప్పులైన్లు లికేజి కావడంతో నీళ్ళు దుర్వాసన వస్తున్నాయని వైద్యఆరోగ్యశాఖ అధికారులకు ముఖంపైన కాలనీ వాసులు చెప్పడం జరిగింది. కేవలం పారిశుధ్య పనులు ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి అంత హడవీడి చేయడం విడ్డూరంగా ఉంది. 24 వార్డుల పరిధిలో ఏదైన జరగరాని సంఘటన జరిగితే తప్పా ప్రజలపై కపటప్రేమ చూపిస్తూ చేతులు దులుపుకోని వెళ్లే అధికారుల తీరుపై పట్టణ ప్రజలు ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల పాటు మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రతి ఇంటింటికి వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెరుగైన సేవలు అందిస్తామంటూ ప్రజలకు భరోసా కల్పించుకుంటూ వెళ్తూన్నారు. ఏదిఏమైన్నప్పటికి ప్రజల ప్రాణాలు పోతున్నప్పటికి కాలనీ ప్రజలను పరామార్శించే కన్నుచూపు మేర అధికారులు కనిపించలేదు. కేవలం విధి నిర్వహణలో వచ్చామా వెళ్లామా సమస్య పరిష్కారం జరిగిందా లేదా అనే విషయాలపై దృష్టి పెట్టడం గమనార్హం.

# నన్నారి సాగుతోనే చెంచు గిరిజనుల అభివృద్ధి : జిల్లా కలెక్టర్

**ఆత్మకూరు, ఫిబ్రవరి28, ప్రభాతవార్త:** నల్లమల అటవీ ప్రాంతంలో నివశించే చెంచు గిరిజనులు రైతు సాగుతోనే అభివృద్ధి చెందే విదంగా అధికార యంత్రాంగం పనిచేస్తుందని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజాకుమారి ఘనియా, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్‌లు తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని బైర్లూటి చెంచు గూడెంలో నన్నారి నర్సరి కేంద్రాని శ్రీశైలం ఐటిడిఏ పిఓ వెంకటశివ ప్రసాద్ ఆధ్వర్యంలో పరిశీలన చేశారు. చెంచుల జీవన శైలి అభివృద్ధిపై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. 10 ఎకరాలలో గిరిజనులకు నన్నారి సాగు చేస్తే అభివృద్ధి చెందుతారని జిల్లా కలెక్టర్ తెలిపారు. బైర్లూటి కేంద్రంలోని గిరిజనుల స్టోర్ ఏర్పాటు చేసి అడవిలో దొరికే ఉత్పత్తులను ఆర్థిక వనరులుగా సమకూర్చుకునే విదంగా అధికార యంత్రాంగం పనిచేస్తుందన్నారు. నంద్యాల జిల్లా శ్రీశైలం ఐటిడిఏ పరిధిలో చెంచుల అభివృద్ధికి మౌళిక సదుపాయలు కల్పిస్తూ సంక్షేమ పథకాలు అందించే విదంగా ముందుకు వెళ్లాలని గుర్తు చేశారు. వివిద రకాలతో ఏర్పాటు చేసిన పోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ముఖ్యంగా శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరు మండల పరిధిలో చెంచు గిరిజన గూడెలలో నివాసం ఉంటున్న గిరిజనుల అభివృద్ధికి అన్ని విదాలుగా తమ పొలాలలో సాగు చేసుకునేందుకు జిల్లా అధికార యంత్రాంగం పనిచేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు మేనేజర్ కేజీ.నాయక్, ఎంపిడిఓ సుబ్రమణ్యం, హౌసింగ్ఏఈ ఐటిడిఏ ఎన్ఆర్ఈజిఎస్ ఏపిఓ నాగార్జున, పలుశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వాంతులు, విరేచనాలతో ఇద్దరు మృతి

– మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన ఎంపి బైరెడ్డి శబరి

**నంద్యాల, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త ప్రతినిధి**



నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణం 5వ వార్డు నీలితొట్టివీధిలో కలుషిత నీరు త్రాగి ఇద్దరు మృతిచెందడం పట్ల నంద్యాల ఎంపి బైరెడ్డిశబరి శుక్రవారం ఆందోళన వ్యక్తం చేశారు. మృతులు శివపురం గ్రామానిఇకి చెందిన రహంతుల్లా(50), బసిరూన్ (60) ఆత్మకూరులో బంధువుల ఇంటికి వచ్చి కలుషితనీరు సేవించి మృతిచెందడం బాధగా ఉందని ఆమె అన్నారు. మృతులకు సంతాపం తెలిపి కుటుంబసభ్యులకు సానుభూతిని తెలియజేశారు. వెంటనే పారిశుద్ధ్యపనులు చేపట్టాలని ఆదేశించారు. బాధితులకు వైద్యసేవలు అందుబాటులో ఉంచాలని సూచించారు. పారిశుద్యలోపాన్ని నివారించే పనులు వెంటనే చేపట్టాలని ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబును ఆదేశించారు. అస్వస్థతకు గురైన ఆరుమందికి వైద్యసేవలు అందించాలని సూచించారు. వాంతులు, విరేచనాలు కావడంతో ఆత్మకూరు ప్రభుత్వవైద్యశాలలో ప్రథమచికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించగా కోలుకోలేక ఇరువురు మృతిచెందారని బైరెడ్డిశబరి తెలియజేశారు.

# సామాన్య ప్రజలు మెచ్చిన బడ్జెట్

**ఆదోని ఫిబ్రవరి 28 ప్రభాతవార్త.** ఆదోని టీడీపీ మాజీ ఇంచార్జి మరియు తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆదికృష్ణమ్మ అన్నారు అనంతరం ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన మొట్ట మొదటి పూర్తిస్థాయి బడ్జెట్ లో సంక్షేమానికి అభివృద్ధికి హామీల అమలు తమ ప్రాధాన్యత ఇచ్చి స్వర్ణాంధ్ర నిర్మాణానికి బాటలు వేయడం జరిగింది. వైసిపి చేసిన విధ్వంశాల నుంచి వ్యవస్థలను పునరుద్ధరిస్తూ అనేక సవాళ్లను సంక్లిష్ట పరిస్థితులను అధిగమించి రాష్ట్రాన్ని పునరునించేలా బడ్జెట్లో రూపొందించిన ఆర్థిక శాఖ మంత్రి కేశవ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పేద మధ్యతరగతి ప్రజల ఆకాంక్షల కనుగుణంగా బడ్జెట్ను ప్రవేశ పెట్టడం జరిగింది. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ రైతుల మహిళల కొనుగోలు శక్తి పెరిగేలా ప్రాంతీయ అసమానతలు అధిగమించేలా అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా బడ్జెట్ రూపొందించారు గత ప్రభుత్వపు దుర్మార్గపు పన్నులు తొలగిస్తూ ప్రజలపై ఎటువంటి కొత్త పన్నుల భారం మోపకుండా రాష్ట్రానికి రెవెన్యూ సమకూలీల బడ్జెట్ను రూపొందించారు. మూలధన వ్యయానికి ఖర్చు పెట్టకపోతే రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి ఉండదని ప్రాథమిక సూత్రాన్ని పాటించి బడ్జెట్లో మూలగల వ్యయానికి అధిక నిధులు కేటాయించడం జరిగింది. 2014 19 మధ్య టిడిపి ప్రభుత్వం మూలధనం వ్యయం కోసం 59 ఖర్చు చేస్తే 2019 24 మధ్య వైసీపీ ప్రభుత్వం కేవలం 22 ఖర్చు చేసింది. జగన్ పాలను మూలధనం వ్యయం 60 తగ్గింది. మేనిఫెస్టో అమలకు ప్రాధాన్య త ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలకు బడ్జెట్లో అధిక ప్రాధాన్యత ఇవ్వడం ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధికి అర్థం పడుతుంది ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు 4000 దివ్యాంగులకు 15000 అన్న క్యాంటీన్లో 2004 ఏర్పాటు, 16,437 పోస్టులతో డిఎస్సి వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. రైతుల పెట్టుబడి సహాయానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ అన్నదాత సుఖీభవ పథకానికి బడ్జెట్లో 6300 కోట్లు కేటాయించడం ద్వారా రైతులకు వెళ్ళొద్దనంగా నిలబడుతుంది సాగుకు అవసరమైన పెట్టుబడి వెతుక్కోవాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వమే సహకారం అందిస్తుంది. కూటమి ప్రభుత్వ ప్రాధాన్యతలో రైతు సంక్షేమమే ప్రధానం అన్న విషయం ఈ బడ్జెట్ కేటాయింపుల ద్వారా మరోసారి





స్పష్టమైంది వ్యవసాయ అనుబంధ రంగాలకు భారీ ఎత్తున నిధులు కేటాయించడం జరిగింది పంటలకు మద్దతు ధర కల్పించేలా రైతందానికి వెన్నుదన్నుగా నిలిచేలా కేటాయింపులు జరపడం చారిత్రాత్మకం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మైక్రో ఇరిగేషన్ కోసం 2024 జులైలోనే 176 కోట్ల విడుదల చేసి అదనంగా 80 వేల హెక్టార్లను సాగులోకి తెచ్చేందుకు ప్రణాళిక రూపొందించింది. ధాన్యం పెండింగ్ బకాయిలను 16,74 కోట్లు చెల్లించడంతోపాటు 8 నెలల్లో 32.7 లక్షల మెట్రిక్ ధాన్యాన్ని కొనుగోలు చేసి 48 గంటలు 7564 కోట్లు చెల్లించడం జరిగింది. గత ప్రభుత్వ అసమర్థత వల్ల నిర్వీర్యమైన వైద్య రంగాన్ని గాడిలో పెట్టేలా బడ్జెట్లో పెద్ద ఎత్తున 19,265 కోట్లు నిధులు కేటాయించారు. మహిళా సంక్షేమమే కుటుంబ సమాజ సంక్షేమీమని మహిళా శిశు సంక్షేమానికి అధిక ప్రాధాధిస్తూ ఈ బడ్జెట్ లో రికార్డ్ స్థాయిలో 432 కోట్లు కేటాయించడం జరిగింది అన్నారు.

# ముగిసిన అంగన్వాడి ఇంటర్వ్యూలు.

: ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్



**ఆదోని ఫిబ్రవరి28 ప్రభాతవార్త :** ఆదోని డివిజన్ పరిధిలో అంగన్వాడి ఇంటర్వ్యూలు ముగుసాయని ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆదోని సబ్ కలెక్టర్ వారి కార్యాలయంలో ఆదోని డివిజన్ సంబంధించి అంగన్వాడి ఇంటర్వ్యూలు నిర్వహణ జరిగాయి. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ... డివిజన్లో అంగన్వాడి వర్కర్స్ 6 ఖాళీలకు ఉండగా 25 మంది దరఖాస్తు చేసుకున్నారు 23 మంది హాజరు అవ్వగా, ఇద్దరు గైహాజ్జరు అయ్యారు, అంగన్వాడి హెల్పర్స్ 40 ఖాళీలు ఉండగా 174 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. 154 మంది అభ్యర్థులు హాజరుఅవ్వగా, 20 గైహాజ్జరు అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐ.సి.డి.ఎస్ ప్రాజక్ట్ డైరెక్టర్ నిర్మల దేవి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సత్యవతి, సిడిపివోలు ఉమామహేశ్వరి, సఫర్నిషా బేగం, నాగమణి, శశికళ, తదితరులు పాల్గొన్నారు.

# ఎద్దుల పోటీలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి28, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని పెట్నికోట గ్రామం వద్ద ఉన్న శ్రీ గుండుమల్లేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చేతుల మీదుగా శుక్రవారం రాష్ట్రస్థాయి ఎద్దుల పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలకు ఆరు జతల ఎద్దులు వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ పోటీలల్లో మొదటి బహుమతి రూ.40వేలు జూటూరి రామకృష్ణారెడ్డి మరియు షేక్ మైమన్నా వీరి ఎద్దులు 3900 అడుగులు లాగి మొదటి బహుమతి సాధించాయి. రెండవ బహుమతి జూటూరి రామకృష్ణారెడ్డి మరియు సిద్దవటం దేవేందర్‌రెడ్డి వీరి ఎద్దులు 3431.8 అడుగులు లాగి రెండవ బహుమతి సాధించాయి. మూడవ బహుమతి బేళ్ల సురేంద్ర ఎద్దులు 3400 అడుగులు లాగి రూ.20వేలు గెలుపొందాయి. నాల్గవ బహుమతి కనకాద్రిపల్లె గ్రామానికి చెందిన చెన్నారెడ్డిగారి తిరుణాకర్‌రెడ్డి ఎద్దులు 1572.6అడుగులు లాగి రూ.10వేలు సాధించాయి. ఐదవ బహుమతి గూడూరు శివారెడ్డి మరియు రాచమల్లు బాలసుబ్బారెడ్డి ఎద్దులు రూ.5వేలు గెలుపొందాయి. కన్సొలేషన్ బహుమతి ప్రొద్దుటూరు చెన్నకేశవ 3309 అడుగులు లాగి రూ.20వేలు గెలుచుకున్నాయి. ఈ ఎద్దుల పోటీలను మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మరియు జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు ఈ పోటీలను తిలకించారు. ఈ కార్యక్రమంలో పేరం సత్యనారాయణరెడ్డి, డీలర్ వెంకట్రామిరెడ్డి, కొండారెడ్డి, అంబటి గురివిరెడ్డి, నందిపాడు గురివిరెడ్డి, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలనీల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు

**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్తః** నగర పరిధిలోని కాలనీల్లో సమస్యలను ఒక్కొక్కటి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు తెలిపారు. శుక్రవారం 46వ వార్డు నరసింహారెడ్డి నగర్‌లో వివిధ కాలనీల్లో కమిషనర్ విస్తృతంగా పర్యటించారు. అయా కాలనీల్లో పూడికతీత పనులను పరిశీలించారు. ధ్వంసమైన మురుగు కాల్వలు కెసి కాల్వ వద్ద రక్షణ పనులను పరిశీలించారు. వాటికి మరమ్మత్తులు చేపట్టాలని వెంటనే పూడికతీత పనులు చేపట్టాలని అదేశించారు. తాగునీటి వృధాకు అస్కారం లేకుండా తక్షణమే పైపులైన్, కొళాయిల వద్ద లీకేజిలను అరికట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీనివాసులు, డిఈఈ గంగాధర్, ఏఈ నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో అస్తిపంజరం లభ్యం

**కొత్తపల్లె, ఫిబ్రవరి 28, ప్రభాతవార్తః**



చెరువులో మగ అస్తిపంజిరం లభ్యమయినట్లు హెడ్‌కానిస్టేబుల్ రవీంద్రబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రం కొత్తపల్లి చెరువులు రైతులు ఒక అస్తిపంజిరాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆ లభ్యమైన అస్తిపంజిరం వద్ద పుర్రె, చేతుల కాళ్ళ ఎములు, లైట్ పింకు కలర్ టవల్, చిరిగిపోయిన డ్రాయర్ ఆకుపచ్చ రబ్బరు చెప్పులు గుర్తించినట్లు ఆయన తెలిపారు. విఆర్వో బాబు మియా ఇచ్చిన ఫిరాయ్యదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ రవీంద్రబాబు తెలిపారు.

# మంత్రి బీసీ సహకారంతో టైలర్స్ సమస్యలను పరిష్కరిస్తాం

– బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లె, ఫిబ్రవరి28, ప్రభాతవార్త:** పట్టణంలోని టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక పొదుపు భవనంలో నిర్వహించిన టైలర్స్ డే వేడుకల్లో ముఖ్య అతిథిగా రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డి పాల్గొన్నారు. ఇందులో భాగంగా టైలర్స్ అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ అసోసియేషన్ ప్రెసిడెంట్ యూనియన్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తుండడం హర్షణీయమన్నారు. టైలర్స్ వారి సమస్యలను తెలియజేస్తే వాటిని మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి తెలియజేసి పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. టైలర్స్ సమాజానికి ఎంతో ముఖ్యమైనవారని, వారి సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి టైలర్స్ కోసం ప్రత్యేకంగా ట్రస్ట్ ఏర్పాటు చేశారని అందులో భాగంగా మెంబర్‌షిప్ తీసుకుని అందరు లబ్దిపొందాలని సూచించారు. ప్రచార సమయంలో ఇళ్లులేని వారికి రెండు సెంట్ల స్థలంలో స్వయంగా ఇల్లు నిర్మించి ఇస్తామని ఇచ్చిన వాగ్దానం త్వరలో అమలు చేస్తామని గుర్తు చేశారు. అదే విధంగా గత ఐదు సంవత్సరాలుగా నిలిచినపోయిన ముస్లిం షాదిఖానాను తన సొంత నిధులతో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి తిరిగి ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బి.వి.రమణ, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, సాయి రామ్, మురళీ, టీడీపీ నాయకులు, పట్టణంలోని టైలర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ లే అవుట్లపై చర్యలు లేవా.. ?

– గూడూరు నగర పంచాయతీ అధికారులను సూటిగా ప్రశ్నించిన పాలక వర్గం

**గూడూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** గూడూరు నగర పంచాయతీ పరిధిలో వేసిన అక్రమ లేఅవుట్లపై చర్యలు లేవా .. ? అని నగర పంచాయతీ అధికారులను పాలక వర్గం సభ్యులు సూటిగా ప్రశ్నించారు. స్థానిక నగర పంచాయతీ కమీషనర్ రమేష్‌బాబు అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం వాడి వేడిగా సాగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో నగర పంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్లు అస్లాం, లక్ష్మన్నతో పాటు పాలక వర్గం సభ్యులంతా పట్టణ శివారు ప్రాంతంలో అ క్రమ లే అవుట్లు వేశారని, వీటి వల్ల పంచాయతీ పాలక వర్గానికి సమకూరే ఆదాయ వనురులు రాకుండా పోతున్నాయన్నారు. వీటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పాలక వర్గం సభ్యులంతా పెద్ద ఎత్తున దుమారం లేపారు. అంతే గాక పట్టణంలో అనధికారికంగా కొళాయి కనెక్షన్లు వేసుకున్నారన్న విషయంపై పాలక వర్గం సభ్యులంతా సమావేశంలో పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఇలాంటి వాటిని తొలగించిన తరువాత పట్టణంలో కొళాయి కనెక్షన్లపై పన్ను పెంచాలని సూచించారు. అదే విధంగా పట్టణంలో పలు చోట్ల ట్రాఫిక్ అంతరాయాలు పెరిగిపోతున్నాయన్నారు. వీటిపై వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, స్థానిక పాత బస్టాండులో మహిళలకు మరుగుదొడ్ల సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ విషయంపై స్పందించిన నగర పంచాయతీ కమీషనర్ రమేష్ బాబు మాట్లాడుతూ నగర పంచాయతీ పాలక వర్గం సహకారం ఉంటేనే పట్టణ అభివృద్ధిని సాధించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కౌన్సిలర్లు ఖలీల్ భాష, సురేస్, దస్తగిరి, కో ఆప్సన్ సభ్యులు మదార్ సాహెబ్, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# నాటుసార రహిత సమాజ నిర్మాణం కొరకు సహకరించండి

– ఎక్సైజ్ సిఐ భార్గవ్‌రెడ్డి



**పెద్దకడుబూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** నాటుసార రహిత సమాజ నిర్మాణం కొరకు ప్రజలు సహకరించాలని కోసిగి ఎక్సైజ్ సిఐ భార్గవ్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో నవోదయం 2.0కార్యక్రమంలో భాగంగా నాటుసారా నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నాటుసారా, మద్యం వల్ల అనేక కుటుంబాలు నాశనమవుతున్నాయని రోజు వారి సంపాదనలో ఎక్కువ మంది నాటుసారా, మద్యంకే ఖర్చు చేస్తున్నారని దీంతో కుటుంబ పోషణ భారమై అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. నాటుసారా రహిత సమాజ నిర్మూలనకు సహకరించాలని ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. గ్రామాల్లో ఎవరైనా నాటుసారా, మద్యం అమ్మినా, అక్రమ రవాణా చేసినా చర్యలు తప్పవన్నారు. నాటుసారా రహిత రాష్ట్ర నిర్మాణ లక్ష్యం కొరకే నవోదయ 2.0కార్యక్రమాలను ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ కేటాయింపులో అన్ని వర్గాలకు న్యాయం

– ప్రతిపక్ష హోదాలేని వైసీపీ ఎమ్మెల్యేలు ప్రభుత్వం పై విమర్శలా
– ఆలూరు టీడీపీ ఇన్‌చార్జ్ వీరభద్ర గౌడ్



**ఆలూరు రూరల్, ఫిబ్రవరి28, ప్రభాతవార్త:** అభివృద్ధికి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చే విధంగా కూటమి ప్రభుత్వం బడ్జెట్‌లో సంక్షేమ పథకాలకు కేటాయింపులు చేయడం హర్షణీయమని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జ్ వీరభద్ర గౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఆర్థికశాఖ మంత్రి పయావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అన్ని రంగాలకు ప్రాధాన్యత దక్కిందన్నారు. ముఖ్యంగా సాగునీటి రంగానికి బడ్జెట్ కేటాయింపు వల్ల వెనుకబడిన ఆలూరు ప్రాంతంలో వేదావతి ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎంను కోరామన్నారు. వేదావతి ప్రాజెక్టు పూర్తయితే దాదాపుగా 80వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ తల్లికి వందనానికి బడ్జెట్ కేటాయింపులు చేశారన్నారు. ఆలూరు నుంచి ఎమ్మెల్యేగా ఉన్న విరూపాక్షి నియోజకవర్గ సమస్యలు ప్రస్తావించకుండా మాజీ ఎమ్మెల్యేను, పోసాని మురళీకృష్ణను అరెస్ట్ చేసినందుకుగాను ప్రెస్‌మీట్లు పెట్టడంతోనే సరిపోయిందన్నారు. ప్రతిపక్ష హోదా కోల్పోయిన వైసీపీ ఎమ్మెల్యేలు కూటమి ప్రభుత్వం పై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందని చెప్పడంలో అర్థంలేదన్నారు. తప్పుచేసిన వారికి శిక్షలు తప్పవన్నారు. ఈ సమావేశంలో ఆలూరు బ్రాంచ్ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షులు కృష్ణప్ప, టీడీపీ మండల అధ్యక్షులు అశోక్ యాదవ్, నాయకులు రామనాథ్ యాదవ్, గిరి మల్లేష్ గౌడ్, తిమ్మయ్య, సురేంద్ర, రవి యాదవ్, ముద్దరంగ కొమ్ము రామాంజనేయులు, రాజు, రాము యాదవ్, కేశన్న, హనుమప్ప, మసాలా జగన్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఆకట్టుకున్న సైన్స్ ప్రదర్శన



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 28, ప్రభాతవార్తః** అధునిక ప్రపంచంలో ప్రతిఒక్కరి దైనందిన జీవితంలో సైన్స్ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి అంశం వీటిపై ముడిపడి ఉందని పిడియాట్రిక్ వైద్యురాలు విజయవాణి, క్లస్టర్ ప్రిన్సిపాల్ అన్వర్ బాష తెలిపారు. సివి రామన్ సేవలు స్మరించుకుంటూ స్థానిక మాదవనగర్‌లోని నారాయణ పాఠశాలలో ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాప్ అధ్యక్షతన శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సైన్స్ ప్రదర్శనకు స్కూల్ క్లస్టర్ ప్రిన్సిపాల్ అన్వర్‌బాష, పిడియాట్రిక్ వైద్యురాలు ముఖ్యఅతిథులుగా హాజరయి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ సైన్స్ రంగంలో విద్యార్థులకు అసక్తి కలిగేలా చేయడం కొత్త ప్రయోగాల వైపు వారిని ప్రేరేపించడం, వైజ్ఞానిక విషయాలపై అవగాహన కల్పించడం ద్వారా ఇలాంటి ప్రదర్శనలు ఉపయోగపడతాయన్నారు. బౌతికశాస్త్రంలో సివి రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనుగొన్నారని అందుకు గుర్తుగా రామన్ సేవలను స్మరించుకుంటూ దేశంలో సైన్స్ దినోత్సవంగా నిరవ్వహిస్తున్నారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఏజిఎం రమేష్‌కుమార్, కో ఆర్డినేటర్ వైస్ ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో అంకెలగారడి

–కేటాయింపులు శూన్యం
–బనగానపల్లె కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి బాలుయాదవ్

**నంద్యాల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త ప్రతినిధి :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేవపెట్టిన బడ్జెట్‌లో అంకెలగారడి మినహా కేటాయింపులు ఏమిలేవని బనగానపల్లె కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి బాలుయాదవ్ విమర్శించారు. ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఈ బడ్జెట్ వల్ల బిసిలకు ఒరిగిందేమిలేదన్నారు. నిరుద్యోగభృతి అంటూ ఆశలు కల్పించారని, బడ్జెట్‌లో ఆ ఊసే లేదన్నారు. రైతాంగానికి పెద్దగా ఉపయోగం లేకపోగా ఇచ్చిన హామీలునెరవేర్చే పరిస్థితి లేదని ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో ప్రజలకు అర్థమైందన్నారు. అరకొర నిధులతో రైతు ప్రయోజనం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. కేవలం రూ.300కోట్లతో ధరలు ఎలా స్థిరకరిస్తారని అడిగారు. దీపం పథకానికి ఏడాదికి రూ.4వేల కోట్లు అవసరమైతే కేవలం 2వేల కోట్లు కేటాయించారన్నారు. ప్రతిమహిళకు నెలకు రూ.1500 ఇసామని చెప్పి మహిళలను మోసం చేశారన్నారు. ఉచితరుణాలు ఇస్తామని ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. నిరుద్యోగభృతి పేరుతో నిరుద్యోగులను మోసం చేయడం కాదా అని అడిగారు. రాష్ట్రప్రజలను మోసం చేసి హామీల అమలు విస్మరిస్తే ప్రజా వ్యతిరేకత తప్పదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడి నిధులు కేటాయించి సంక్షేమాన్ని అమలు చేయాలని బాలుయాదవ్ సూచించారు.

# జోడు రథోత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

– ఎస్ఐ చంద్ర

**హాలహర్వి, ఫిబ్రవరి28, ప్రభాతవార్త;** మండలంలోని గూళ్యం గ్రామంలో జరిగే శ్రీ గాదిలింగేశ్వరస్వామి జోడు రథోత్సవ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలని హాలహర్వి ఎస్ఐ చంద్ర అన్నారు. శుక్రవారం గూళ్యం గ్రామంలో ఆయన పర్యటించారు. శ్రీ గాదిలింగేశ్వరస్వామి జోడు రథోత్సవ ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన జరిగేశ్రీ గాదిలింగేశ్వరస్వామి జోడు రథోత్సవ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఉత్సవాల్లో ఎలంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహిస్తామన్నారు. ఉత్సవాల్లో ఎవరైనా అల్లర్లు సృష్టించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ వీరారెడ్డి, పోలీసులు గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

# కళ్యాణం కమనీయం...

– ఘనంగా శివపార్వతుల కళ్యాణం
– పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**గడివేముల, ఫిబ్రవరి28, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని శివాలయంలో వెలిసిన రామలింగేశ్వరస్వామి, పార్వతీదేవిల కళ్యాణ మహోత్సవం గురువారం స్థానిక పేట చెన్నకేశవస్వామి ఆలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. పండితుల వేద మంత్రోచ్చరణల నడుమ కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు శివదీక్షస్వాముల ఆధ్వర్యంలో జరిగిన ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తిలకించారు. శివపార్వతుల కళ్యాణ్ని భక్తులు తిలకించి భక్తిపారవశ్యంతో పరవశించిపోయారు. అలాగే బుధవారం రాత్రి 11;30 గంటల సమయంలో లింగోద్భవ కాలంలో శివదీక్ష స్వాములు రామలింగేశ్వరస్వామికి గంగాభిషేకం, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. శివాలయ రామలింగేశ్వరస్వామి ఆలయ అర్చకులు మోహనశర్మ(బ్రహ్మయ్య) తదితర వేద పంఇతులు సురేంద్రశర్మ, విగ్నేష్‌శర్మలు కళ్యాణాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో ఈపూరి మహేష్‌బాబు దంపతులు, రేవూరు సాయి దంపతులు, మల్లికార్జునగౌడ్ దంపతులు, దేశం విశ్వనాథ్‌రెడ్డి దంపతులు, చిత్రాల మణికంఠ దంపతులు, శివదీక్ష విరమణ స్వాములు, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.